"సిగ్గూ లజ్జా లేదు ముండకి. బరి తెగించింది. ఎవరికొంప తీస్తాదో! ఎవరి పీకలమీదికి తెస్తాదో!"

అన్నంగిన్నె అరిగిపోతుందేమోనని నుతారంగా తోముతూ పెద్దగా స్వగతం చెప్పుకుంటోంది అప్పలమ్మ.

వంటింట్లో వుల్లిపాయలు కోస్తున్న రాధకి ఆ రెండుమాటలూ వినిపించాయి- "ఎవర్ని అప్పలమ్మా? అలా దీవిస్తున్నావు?" అంటూ కళ్ళు నలుపుకొంటూ బయటికొచ్చింది.

"ఆ కన్నమ్మ ముండమ్మా!" గిన్నె అవతల పారేసి హుషారుగా చేతులు తిప్పుతూ— "ఇందాక రైలుకింద పడతానని బర్దీలమద్దిన నిలుచుందంట. గెంగు కూలీలు కూకలేసి తగిలేశారు. నేనైతే ముండని రైలుకిందకే గెంటేదాన్ని" ఇనుమడించిన వుత్సాహంతో గిన్నె అందుకుంది.

"ఏం? ఎందుకు పడుతుంది రైలు కింద?"

"ఊరుకోమ్మా! నువ్వు మరీని. అదో ఎత్తు. జిత్తులమారి ముండ."

"పాపం... కన్నమ్మంటే నీకెందుకంత కోపం?"

"కోపం కాక మరేంటమ్మా? చెడిపోయిన ముండ." వారం రోజులనుంచీ ఏకవరసగా తిట్టిపోస్తోంది అప్పలమ్మ ఆ కన్నమ్మని.

కన్నమ్మ ఎక్కణ్ణుంచో వచ్చిందట. ఇల్లిల్లూ అడుక్కు తింటోందట. అలా వున్నట్లే వుండి ఇళ్ళకి నిప్పెడుతుందట: అంతే మొగవాళ్ళని వళ్ళో వేసుకుంటుందట — వారం రోజులనుంచీ వూదరకొట్టినట్టు చెప్తోనేవుంది అప్పలమ్మ.

రాధ విని వూరుకోవటం తప్పితే ఆ మాటలేమీ పట్టించుకోలేదు. కన్నమ్మ ఎప్పుడూ రాధ గుమ్మంలోకి రాలేదు — ఆ కన్నమ్మంటే అప్పలమ్మకి ఎందుకంత కోపమో అర్థం కాలేదు — "సరేలే! గిన్నెలు తొందరగా తీసుకురా!" అని వెళ్ళిపోయింది. — "ఇదిగో! తోముతున్నానమ్మా! నాలుగిళ్ళ పని చేసి చేసి



# ఆర్తనాదం

ముప్పాళ రంగనాయకమ్మ

చేతులు మంటలు పుడతున్నాయి. నాకు సాగదమ్మా! అంతే యినవు. నా పనే కావాలంటావు" స్వగతాలు చెప్పుకుంది అప్పలమ్మ.

ఆ రోజు మధ్యాహ్నం — కొత్త పత్రికలు చదువుకుంటూ — నిద్రలోకి జారిపోయింది రాధ.

మిట్టమధ్యాహ్నం — ఒంటిగంట దాటింది. ఎండ మిరిసి పడుతోంది. ఎవరో వీధితలుపు కొడుతున్నట్టు లీలగా వినిపించింది. కీచుగొంతుకతో చంటిబిడ్డ ఏడుపుకూడా ... ఉలిక్కిపడి లేచింది రాధ. గబగబా వెళ్ళి తలుపులు తీసింది. గుక్కపట్టి ఏడుస్తోన్న పిల్లాణ్ణి చేతుల్లో పెట్టుకుని కొయ్యబొమ్మలా నిలబడి వుందామనిషి. నల్లటి నలుపు — పొట్టి — స్ఫోటకం మచ్చలు — నిమ్మకాయంత ముడి — ఒళ్ళంతా కప్పని బారెడు గుడ్డ— కాళ్ళదగ్గర నల్లటి సంచి — కళ్ళనిండా నీళ్ళు — "ఎవరు నువ్వు? ఏం కావాలి?" నిద్రమత్తుతో విసుక్కోకుండా అడిగింది రాధ.

ఆ మనిషి గబుక్కున కళ్ళు తుడుచుకుంది — గుటక మింగి బొంగురు కంఠంతో — "అమ్మా! పిల్లోడు సచ్చి

పోతాడేమో భయంగా వుంది. పొద్దుట్నుంచీ కడుపులో కేమీలేదు. ఎందర్నో అడిగాను. పో పొమ్మన్నారు ఒక్క అణా డబ్బులియ్యి తల్లీ !" ఆ పాఠం ఎందరికో చెప్పినట్లు గడగడా చెప్పేసింది. కళ్ళల్లో నీళ్ళు జలజలా రాలిపడ్డాయి.

ఆ పిల్లాడు చేతుల్లో వుండటంలేదు. గింజుకుంటున్నాడు. మూడు నెలలకంటే ఎక్కువ వుండవు. మొహాన్ని బట్టి అనుకోవటంగానీ కాళ్లూ, చేతులూ పుల్లల్లా వున్నాయి. రాధకి చాలా జాలేసింది – "డబ్బులిస్తానుగానీ నువ్వు పాలు కొని పట్టేసరికి చాలా ఆలస్యం అవుతుంది. మా యింట్లో కొంచెం పాలున్నాయి. వెచ్చబెట్టి యిస్తాను. లోపలికి రా !"

ఆ మనిషి అలాగే నిలబడింది తెల్లబోయి. "ఫర్వాలేదు. అదుగో – అలా వాకిట్లోంచి వెళ్ళు". పెరటి వేప్ప వరండాలో కూర్చో, పాలు తెస్తాను."

రాధ లోపలికి వెళ్ళి – స్టౌ వెలిగించి – పాలూ నీళ్ళూ కలిపి వెచ్చబెట్టి – పంచదార కలిపి – గ్లాసులో పోసి తీసుకు వచ్చింది.

పిల్లాడు ఏడ్చే వోపిక లేక తల్లి చేతుల్లో వాలిపోయి కునకుతూ పడుకున్నాడు.

"ఎలా పోస్తావు పాలు? చిన్న చెంచా యివ్వనా ?"

"ఒద్దమ్మా ! నాదగ్గిర సీసా వుంది." ఆ మనిషి సంచిలోంచి రంగుసీసా తీసింది.

పిల్లాడిని తల్లి ఒళ్ళో పడుకోబెట్టుకుని పాలు పడుతోంటే రాధ పీటతెచ్చి వేసుకుని కొంచెం దూరంగా కూర్చుంది.

పిల్లాడు ఆవురావురుమంటూ పాలన్నీ తాగేశాడు. ఒళ్ళోనే నిద్రపోయాడు.

గచ్చుమీద ఓ పాతగుడ్డ పరిచి వాణ్ణి పడుకోబెట్టింది తల్లి – "అమ్మా ! కొంచెం ఈ కోకగుడ్డ పిండుకుంటాను. తడిపేశాడు. చెంబుతో కాసిని నీళ్ళిస్తారా?" అంది.

"ఆ. అదిగో ! ఆ స్నానాల గదిలో పంపు వుంది, వెళ్ళు. సుబ్బరంగా ఉతుక్కో." దారి చూపించింది రాధ.

ఆ మనిషి చుట్టుకున్నది రెండుబారల గుడ్డ. అదంతా తడిసి ఒంటికి అంటుకుపోయింది. తడిపిన చెంగు ఎండలో ఆరబెట్టి తనూ ఎండలో కూర్చుంది.

ఎండ నిప్పులు చెరుగుతోంది. అంత ఎండలో కూర్చున్న మనిషి విలవిలా వాడిపోవాల్సిందే !

"నీ సంచిలో ఇంకో చీర లేదూ ?" రాధ వరండాలో నిలబడి అడిగింది.

"లేదమ్మా ! రెండు కోకలుండేయి. ముయ్యాక చిరిగిపోయాయి. ఫర్వాలేదులేమ్మా ! అదే ఎండిపోతది."

రాధ లోపలికి వెళ్ళి పాతగుడ్డలపెట్టి తీసింది. చిరుగుపట్టిన చీరెలు రెండున్నాయి. తెల్లంచు నల్లచీర బయటికి తీసి తెచ్చింది – ఎండలో కూర్చున్న మనిషి దగ్గరికి గిరాటు పెడుతూ – "ఈ చీర కట్టుకో. ఆ గుడ్డ విప్పేసి ఎండలో పడేసి యిలా రా ! కొంచెం అన్నం వుంది, తింటావా ?"

"మీ దయ తల్లీ !"

తెల్లంచు నల్లచీర కట్టుకుంటే ఆ మనిషికెంతో కళ వచ్చింది. పెన్నిధి దొరికినంత తృప్తి కనిపించింది మొహంలో.

అన్నం, పప్పూ ఓ విస్తరాకులో పెట్టి తీసుకొచ్చింది రాధ. నాలుగు ముద్దల్లో తినేసిందా మనిషి. విస్తరాకు పారేసి వచ్చి చేతులు కడుక్కుంది.

"అమ్మా ! కాస్సేపిక్కడ నడుంవాలుస్తాను. పిల్లోడు లేచాక తీసుకుపోతాను."

"అలాగే, పడుకో. ఆ సంచి తలకింద పెట్టుకో. అన్నట్టు నీ పేరేవిటీ ?"

"కన్నమ్మండీ !"

"కన్నమ్మా ?" రాధ ఆశ్చర్యపడింది – "కన్నమ్మవి నువ్వేనా ?" రెట్టించింది.

కన్నమ్మ లేచి కూర్చుంది.

"పడుకో. పడుకో పూరికే అడిగాన్లే." రాధ లేచి లోపలికి వచ్చేసింది. పడుకుంటే నిద్ర పట్టలేదు.

పది నిమిషాల్లో వెళ్ళి చూసేసరికి తల్లీ పిల్లడూ స్పృహ తప్పి పడివున్న వాళ్ళలా నిద్ర పోతున్నారు.

ఈ కన్నమ్మని అప్పలమ్మ తిట్టనిరోజు లేదు. చెడ్డముండట ఏవిటా చెడ్డ ?

మూడు గంటలవేళ కన్నమ్మకి మెలకువ వచ్చింది. రాధ అంటుగిన్నెలన్నీ వాకిట్లో వేసి – "అప్పలమ్మ ఇంకా రాలేదు మమ్మా దీనికేమైందో! అబ్బబ్బ' ప్రాణాలు తీసేస్తోంది. ఎప్పుడు విరగడౌతుందో తెలిసేలా లేదు" చిరాకు పడుతూ బియ్యం ఏరటానికి కూర్చుంది. కన్నమ్మ పూడిపోయిన జుట్టు దులిపి ముడేసుకుంటూ – "నేను కడిగిపెడతానమ్మా గిన్నెలు" అంటూ లేచింది.

ఆపూట అప్పలమ్మ రానే లేదు. పనంతా కన్నమ్మే చేసింది. అంటుగిన్నెలు అద్దాల్లా తోమింది. ఇడీ పప్పు కాటుకలా రుబ్బింది. గదులన్నీ సుబ్బరంగా తుడిచింది. మధ్యాహ్నం రాధ విప్పిన బట్టలు ఉతికి ఆరవేసింది.

పిల్లాడు రెండోసారి పాలు తాగి హాయిగా పడుకున్నాడు.

రాధ మనస్సు ఎంతో తేలిగ్గా వుంది. కన్నమ్మలాంటి పనిమనిషి వుంటే బాగుండును. వేడి వేడి వుప్మా కొంచెం ఆకులో పెట్టి కన్నమ్మకిచ్చింది.

పిల్లలు ముగ్గురూ బళ్లోంచి వచ్చి వరండాలో పడుకున్న పిల్లాడి చుట్టూ చేరారు. వాళ్ళ ప్రశ్నలకి జవాబులు చెప్పేసరికి నీరసం వచ్చింది రాధకి.

"పాపాయి పేరేంటమ్మా ?"

"నాకూ తెలీదు వాళ్ళమ్మనడగండి." అంది రాధ విసుక్కుంటూ. కన్నమ్మ నవ్వి – "ఎంకడుబాబూ ! తిరుపతెంకన్న పేరు' అని చెప్పింది పిల్లలకి – వాళ్ళతో కబుర్లాడుతూ ఓ అరగంట కూర్చుంది. తర్వాత లేచి పిల్లాణ్ణి భుజంమీదేసుకుని సంచీ చేత్తో పట్టుకుంది – "ఎళ్తానమ్మా !"

"ఎక్కడికి ?" అప్రయత్నంగా అడిగింది రాధ. తమాయించుకుంటూ – "అన్నట్టు మీ యిల్లెక్కడా ? అసలెక్కడుంటున్నావూ ?" అంది దీక్షగా చూస్తూ.

'ఎక్కడా లేదమ్మా! ఏ పుణ్యం కే
తల్లికి దయ కలిగితే ఆరింటో.'

'అసలు మీదేవూరూ?'

'ఈ ఊరు కాదమ్మా! శానా ...
దూరంలెండి.'

'ఈ పిల్లాడి బాబెక్కడున్నాడు?'

కన్నమ్మ జవాబు చెప్పలేదు. ంత
వరకూ చెప్పిన జవాబులుకూడా య ష్టం
లేనట్టుగానే చెప్పింది.

'నువ్వేనా పొద్దున్న రైలుకింద ంది
పోదామని నించున్నావుటా? ... ంత
చంటిగుడ్డుని పెట్టుకుని అ దేం ి
కన్నమ్మా?' కొంచెం మందలింపు నే
అంది రాధ.

కన్నమ్మ కళ్ళలో నీళ్ళూరాం –
'బతకలేనోళ్ళు చావకేం చేస్తారమ్మా?'

'అయితే మాత్రం? నాలుగిళ్ళలో ని
చేసుకునైనా బతకొచ్చు. నీకేంలోటు?'

'కనికరించి ఆ ముక్క మీరన్నా ం.
ఈ ఇళ్ళమద్దెకొచ్చిన కాణ్ణించీ ి ప
కుక్కని తరిమినట్టు తరమెయ్యాని
చూస్తున్నారు. ఆ యమ్మో మ ,
ఈయమ్మో మాట. కష్టపడి బతుక
మనే వచ్చాను. రోజు గడి చే ల గ
లేదమ్మా! పేణం ఇసిగిపోతంది.'

'సరేలే. ఈపూట కింకెక్కడికెళ్తా ?
రేపు చూద్దాం. పిల్లాడిని పడుకోబె .
చూడు! ఆ తెల్లగిన్నెనిండా నీళ్ళు
తీసుకురా! ఎసరు పడేస్తాను' ర న
వంటింట్లో కెళ్ళింది.

కన్నమ్మ సంచి కిందపెట్టి పిల్లా
పడుకోబెట్టింది — పిల్లలు ఎంకడి చుట్టూ
చేరారు.

—రాత్రి భర్తవచ్చాక రాధ కన్న
గురించి చెపుతూ — 'పాపం... ఎవ్వ
లేరట. మనిషి మంచిదిలా వుంది. ప
లన్నీ శుభ్రంగా చేస్తోంది. ఈ పనిమ
షుల్తో నా ప్రాణం విసిగిపోతోం
అప్పలమ్మ నెలకి పదిసార్లు యి
నాగాలు పెడుతుంది. సరిగదా ఏ ప
చెయ్యమన్నా పుట్టెడు కోపం. పొద్దు
చూడండి ... టిఫిన్లూ, కాఫీలూ—మీ
ఆఫీసూ-పిల్లలకి స్కూలూ ... అన్నీ తరు
ముకుంటూ వస్తాయి' ఎడతెరిపిలేకుండా
మాట్లాడుతోన్న రాధ వాగ్ధాటికి అడ్డు
పడుతూ—'అబ్బబ్బ! ఎందుకి దండకం
రాధా? అసలు కబురేమిటో చెప్పు?'
అన్నాడు సత్యన్నారాయణ.

'ఏంలేదు. కన్నమ్మని మనింట్లో
వుంచుకుందామా?'

'నీ యిష్టం. పనిమనిషి కావాలంటే
వుంచుకో.'

'దానికి కొంచెం దిక్కుచూపించి
నట్లూ వుంటుంది. బొత్తిగా చంటిపిల్లా
డితో యిల్లిల్లూ తిరుగుతోంది. అందు
కని ...'



'అలాగే. ఇందులో మనకి తరిగి
పోయేదేమీ లేదు. ఇంట్లో మనిషివుంటే
నీకు చాలా సాయంగా వుంటుంది.
అన్నీ ముందుచెప్పి జాగ్రత్తగా వుండ
మని చెప్పు' — సత్యన్నారాయణ భోం
చేసి గదిలోకి వెళ్ళిపోయాడు. రాధ
పొంగిపోయింది.

కన్నమ్మకి అన్నంపెడుతూ నవ్వుతూ
అంది—

'కన్నమ్మా! నీకెక్కడా యిల్లూ
వాకిలీ లేదన్నావు. పోనీ మాయింట్లో
వుండిపోరాదూ?'

కన్నమ్మ తలెత్తి ఆశ్చర్యంగా
చూసింది.

'కన్నమ్మా! ఈ లక్ష్మరూపాయల మాట అందుకోరాదూ?' అంటే ఎలా వుంటుంది?

'అదేవిటి? ...మ ట్లాడవేం?' అంది రాధ.

కన్నమ్మకి ఆనందంతో దుఃఖం వస్తోంది — 'అమ్మా! దేవుడే నన్ను మీగడపలోకి తెచ్చి పడేశాడు. ఈ అన్నంమీద ప్రమాణం. ఇస్వాసంగా మసులుకుంటాను. మీ మేలు మర్చిపోనమ్మా! నా బిడ్డసాక్షి.'

'ఛీ! ఏవిటా ఒట్లు? కష్టపడేవాళ్లకి ఏదో ఒక దారి దొరుకుతుంది. దానికేం భాగ్యంలే... పిల్లాడికి పాలు ఈ చెంబుతో వుంచుతాను. నీకింకా అన్నంకావాలా?'

'ఒద్దమ్మా! కడుపు నిండిపోయింది.'

రాధ గదిలోకెళ్లి కన్నమ్మ పడుకోటానికో చాపా పాతదుప్పటీ తెచ్చి యిచ్చింది. వంటగది సర్దుకుని పిల్లాడికి ...లుపెట్టమని కన్నమ్మనీ హెచ్చరించి ...కోటాని కెళ్ళిపోయింది.

—మర్నాడు చీకట్నే అప్పల... ...దబా తలుపులు బాదుతోంటే అంట్లు ...ముతోన్న కన్నమ్మ లేచి వెళ్ళి తలు... తీసింది.

దెయ్యాన్ని చూసినట్టు బెదిరింది అప్పలమ్మ.

రాధ గుమ్మందగ్గిరికొస్తూ — 'అప్పలమ్మా! నీకు ఖాళీలేదనీ — మనిషి నచూసుకోమనీ చెప్తోనే వున్నావుగా? కన్నమ్మని కుదుర్చుకున్నాను. తర్వాత ... అబ్బాయిని పంపించు. డబ్బులు ...సి యిచ్చేస్తాను' అంది.

'అదేంటమ్మా! ఒక్కపూట రా... ద ... నా చేతిలో పని ...ముండకి...హా?'

'చీకట్నే ఎందుకా కేకలు? నేను ...మ్మంటే వచ్చి పనిచేస్తోంది. దాన్నెందుకు తిడతావు?... రోజుకోపూట ఎగ్గొడతావు. నీతో నాకెలా కుదురుతుంది? చాలు...ని వెళ్ళు.'

'ఎళ్తాలేమ్మా! నా నోటిదగ్గిర కూడు లాక్కుని ఆ ముండెన్నాళ్ళు తింటదో తినమను. దానిజిమ్మడా! దానికి పొయ్యేకాలం రానూ! దానిబిడ్డ బూడిదవ్వా' రాధ తలుపులు వేసేసి మొహం కడుక్కోటాని కెళ్ళిపోయింది. అప్పలమ్మ రంకెలు వినపడుతోనే వున్నాయి కన్నమ్మకి.

* * *

కన్నమ్మ వచ్చి ...రం దాటింది.

గదులు తుడుస్తూ దొరికిన డబ్బులు తెచ్చి యిచ్చేసింది — రెండుమూడుసార్లు.

ఓ సారి రాధ బాత్‌రూమ్‌లో చెవిదుద్దులు మర్చిపోతే జాగ్రత్తగా పట్టుకెళ్ళి యిచ్చింది—'అమ్మా! నా కర్మకాలి ఇయ్యెక్కడన్నా పోతే నా మీదే


కష్టమే ఫలిస్తుంది. సత్యమే జయిస్తుంది.

స్థాపితం : 1957. ఫోన్సు : 917, 11.., 1545.

# రవి ట్యుటోరియల్ కాలేజి

బాలురకు, బా...కలకు, ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో

వేర్వేరు కళాశా...లు, హాస్టల్సు, లేబరేటరీలుగల సంస్థ.

...ట్రిక్, ప్రీ యూనివర్సిటీ,

యస్. యస్. యల్. సి., 12 వ తరగతికి శిక్షణ.

2, 3, 4 లైనులు. బ్రాడీపేట. గుంటూరు—2

ప్రిన్సిపాల్ : సి. వి. యన్. ధన్, ఎం. ఎ.

వుంటుది అనుమానం. కొంచెం జాగ్రత్తగా చూసుకోండమ్మా!" అంది భయపడుతూ.

ఆ వారంరోజులలోనూ కన్నమ్మ కథ కూడా వింది రాధ. కన్నమ్మకి మొట్ట మొదట ఒక పెళ్ళయింది. ఇద్దరు కొడుకులు కూడాను. ఐదారేళ్ళు మొగుడూ పెళ్ళాలు సుఖంగా వున్నారు.

"నీ మొగుడు మంచివాడేనా?" అంది రాధ అడ్డుతగిలి.

"కోపంవొస్తే చితకబాదేవోడు గానీ చాలా మంచోడమ్మా!"

"అంతకోపం ఎందుకువచ్చేదీ? వస్తే మాత్రం..."

"పోనీలేమ్మా! కట్టుకున్నోడు- ఏంచేసినా ఆడికే చెల్లు ఆడే వుంటే నాకీ తిప్పలెందుకు తల్లీ?"

కన్నమ్మ మొగుడు ఏదో జబ్బుచేసి చచ్చిపోయాడు. పిల్లలిద్దర్నీ పెట్టుకుని పుట్టింట్లోనే వుండేది కన్నమ్మ రెండేళ్ళ వరకూ. తల్లీ తండ్రీ లేరు. అన్నా వదిన వున్నారు. ఆ వదిన వాతలు మాత్రం పెట్టలేదు కానీ నానాపాట్లూ పెట్టింది కన్నమ్మని. కడుపునిండా తిండిపెట్టేది కాదు. పెట్టటానికి మాత్రం తిండెక్కడుంది? పోనీ మాటైనా చల్లగా మాట్లాడేదికాదు.

ఓ రోజు కన్నమ్మ అన్న ఒక సంబంధం తీసుకొచ్చాడు కన్నమ్మకి. వాళ్ళ మారుమనువు కులం. అసలు కన్నమ్మకి మళ్ళీ పెళ్ళిచేసుకోవాలని లేదు. కానీ ఎవణ్ణో ఒకణ్ణి కట్టుకోకపోతే ఈ వదిన గారెన్నాళ్ళో బతకనివ్వదు. అయితే అన్న తెచ్చిన సంబంధం మాత్రం కన్నమ్మకి బొత్తిగా యిష్టంలేదు. అరవయ్యేళ్ళుదాటిన వాడిని కట్టుకునేకన్నా వయస్సులో వున్న అప్పన్ననే చేసుకోవచ్చుగా?

అప్పన్న కన్నమ్మా వాళ్ళకి దూరపు చుట్టం. మొదటి పెళ్ళాం పోయిందం పిల్లల్లేరు. కన్నమ్మతో చాలా సార్లు వరాచికాలాడబోయాడు. కన్నమ్మ విసిరికొట్టింది. అయినా వెంటబడి తిరుగుతోనే వున్నాడు.

"నేను అప్పన్ననే చేసుకుంటాను" అంది కన్నమ్మ. వాళ్ళన్నకి చాలా కోపం వచ్చింది. తిట్టిపోశాడు. కన్నమ్మ ఒకరాత్రి పిల్లల్ని వదిలేసి అప్పన్న యింటికి వెళ్ళిపోయింది. అప్పన్నకి తల్లితండ్రీ వున్నారు. కన్నమ్మ రావటం వాళ్ళకి ఇష్టమే. గప్ చుప్‌గా అప్పన్నకీ-కన్నమ్మకీ గుళ్ళో పెళ్ళి చేసేశారు.



"నేను చేసిన బుద్ధితక్కువపని అదేనమ్మా!" అంది కన్నమ్మ పశ్చాత్తాపపడుతూ—"ముసిలోడో-ముతకోడో- మా అన్న చెప్పిన పెళ్ళి చేసుకుంటే నా బతుకు రాజమార్గంలాగ ఎళ్ళిపోయేది. నా కష్టసుఖాలకి మా అన్నే ఆదుకునేవోడు. దొంగపెళ్ళి చేసుకునేటప్పుడు పిసరంత గ్నేనంకూడా లేకపోయింది నాకు."

"ఇప్పుడలా అనిపిస్తుందిగానీ ఆ పరిస్థితుల్లో ఎవ్వరైనా అలాగే చేస్తారు కన్నమ్మా! ఆ ముసిలాడిని చేసుకుంటే అప్పుడెలా వుండేదో నీకేం తెలుసు?" అంది రాధ సానుభూతిగా.

"అవునమ్మా! అప్పన్నతో పెళ్ళయిపోయాక నిమ్మళంగా మా అన్న కోపం పోతదనుకున్నాను. పిల్లల్ని తెచ్చేసుకుందామనుకున్నాను. ఒక నెలరోజులు పోయాక "పిల్లలకోసం ఎళ్ళొంరా!" అంటే అప్పన్నేవన్నడో తెలుసామ్మా? "పిల్లలూ వొద్దు, పీసూ వొద్దు. ఆళ్ళనెవరు మేపుతారు? తిండిదండగ" అని కసిరికొట్టాడు. నేను కాళ్ళా ఏళ్ళాపడి ఏడిచాను. పిల్లల్ని చూడకపోతే వుండలేనని తిండి మానేసి పడుకున్నాను. "అయితే ఒకసారెళ్ళి చూసిరా!" అన్నాడు. ఎంటబెట్టుకు వచ్చేద్దామని ఒక సందేళ బయల్దేరి మా అన్నింటికెళ్ళానమ్మా! ఇలా గడపలో కాలెట్టానో లేదో పిల్లలిద్దరూ నన్నుచూసి అన్నం గిన్నెలు వొదిలేసి బావురుమంటూ కాళ్ళకి చుట్టేసుకున్నారు. దుఃఖం ఆగక వలవలా ఏడ్చేశాను. లోపల్నించీ యముళ్ళా వచ్చాడు మా అన్న. పిల్లలిద్దర్నీ చెరొకరెక్కా పట్టుకుని ఈడ్చుకుపోయాడు — నోటికిరాని బూతులు పేలాడు. గడపలోంచి ఈధిలోకి గెంటేశాడు నన్ను. ఎప్పుడేనా గుమ్మంలో అడుగెడితే కత్తికొక కండలాగ నరికేస్తానన్నాడు. పిల్లల్ని తెచ్చుకుందామంటే ఈ దొవ్వ కోడు. ఇమ్మంటే ఆ డివ్వడు. నేనేం చెయ్యనమ్మా?"

"పోనీలే, నీ అన్న దగ్గిర సుఖంగానే వున్నారుగా? నువ్వు తీసుకొస్తేమాత్రంకంతకన్నా ఏంపెట్టేస్తావు?"

"అందుకే నేనూ గుండె రాయి చేసుకుని వూరుకున్నానమ్మా! ఒక్కేడాది ఎలాగో గడిచింది. అప్పన్న రిష్కాబండి లాగేవోడు. తాగుడు బాగా నేర్చేసుకున్నాడు. నెత్తీనోరూ బాదుకున్నాను. యిన్నాడు [illegible]డు. రేత్తుర్లు యింటికే వొచ్చేవోడు కాదు. ఆడికర్మ ఆడిదని వొదిలేశాను.

ఒకనాడు మా అత్తయ్య వూళ్ళో లేదు. అప్పన్న ఇంటికి రాలేదు. మా మావఁ అద్దరాత్రి నా పక్కలో కొచ్చి కూచున్నాడు. కంగారెత్తిపోయాను. ఈధిలోకి పరిగెత్తాను. తెల్లార్లూ గుమ్మంముందే పడుకున్నాను.

"చీకట్నే వచ్చాడు అప్పన్న..."

"వాడికి చెప్పెయ్యక పోయావా?" రాధ.

"చెప్పేశానమ్మా! మీ అయ్య ఇలా చేశాడు—" అని ఏడ్చేశాను. "ఏడిశావులే. మా అయ్య మంచోడు" అని తూలుతుంటూ లోపలికిపోయాడు. ఇట్టమధ్యాన్నందాకా బండలా పడుకుని నిద్రపోయాడు. లెగిసేసరికి మా మావఁ ఐదు రూపాయల నోటు అందించాడు కొడుక్కి. మా మావఁకి సారా కొట్టుంది. బాగా సంపాదించేవోడు. అస్తమానూ కొడుక్కి డబ్బిచ్చేవోడు. తరవాత ఒక వారం రోజులు నా వూసు రాలేదు. మళ్ళా ఆడికేం బుద్ధి ఫుట్టిందో - ఇంట్లో

TELEPHONE No: 566

# MARUTHI BOOK DEPOT

## GUNTUR-1.

**Ready for sale B. A., B. Sc., B. Com; Text Books and Guides**

### B. A. & B. Com., Text Books

| | |
|---|---|
| Money Banking and International Trade | 10 00 |
| ,, and public Finance by Sanyasaiah and Ranganathachari | 12 00 |
| Business Organisation by Sanyasaiah and Narasimha Murthy | 9 00 |
| Political Science by Sankarapillai | 9 00 |
| Advanced Economic Theory by A. V. Ranganathachary | 10 00 |

### Guides for B. A. & B. Com (Qs. & Ans)

| | |
|---|---|
| Business Organisation by Parabrahmam | 5 00 |
| Statistics by Rama Rao & others | 4 00 |
| Industrial Development of India by A. V. Ranganathachari | 3 50 |
| Industry & Trade by Chari & Chari | 3 50 |
| General Economics by Parabrahmam & Venkateswarlu | 5 00 |
| Economic Problems of India by Ranganathachari & Suryanarayana Murthy | 5 50 |
| Company Law (Revised) by Seshavataram | 3 00 |
| Industrial Economics by Ranganathachari & A. V. Suryanarayana Murthy | 5 00 |
| Mercantile Law | 4 50 |
| Modern Europe by Vittal Rao and Ramamohana Rao | 4 50 |
| B. A. Indian History Part I, II & III by Vittal Rao | 10 00 |
| Public Administration by Vittal Rao | 5 00 |

### B. Sc., Text Books - Botany

| | |
|---|---|
| A Text book of Algae by V. Venkateswarlu, M.A., | 6 00 |
| ,, Fungi ,, ,, | 6 00 |
| ,, Bryophyta ,, ,, | 6 00 |
| ,, Pteridophyta ,, ,, | 6 00 |
| ,, Gymnosperms ,, ,, | 5 00 |
| ,, Morphology ,, ,, | 6 00 |
| A Text book of Plant Physiology by J. L. Kanta Rao | 6 00 |
| Taxonomy by S. N. Ramaswamy | 6 00 |

Guides by eminent authors are also available

### B. Sc., Zoology Qs. & Ans.

| | |
|---|---|
| Invertebrata by B. Narayana Rao | 7 50 |
| Chordata by B. Narayana Rao | 7 50 |
| General Principles and Chick embryology by Anjaneyulu and Prasada Rao | 5 00 |

### B. Sc., Chemistry Qs. and Ans.

| | |
|---|---|
| Inorganic Chemistry by Prasada Rao and Rajeswara Rao | 4 25 |
| Organic Chemistry by Ranga Rao | 3 00 |
| Physical Chemistry by Prasada Rao and Rajeswara Rao | 3 00 |

### B. Sc., Physics Guides

| | |
|---|---|
| Electricity and Magnetism (Qs. and Ans) Ganeswara Rao | 4 00 |
| Properties of Matter (Qs. and Ans) Ramakrishna Sastry | 3 00 |
| Sound (Qs. and Ans) ,, | 2 50 |
| Light ,, ,, | 3 00 |
| Heat ,, by Chalapathi Rao and Sastry | 3 50 |

### P. P. C. Text Books

| | |
|---|---|
| Zoology Text book by S. E. Prasada Rao and others | 7 00 |
| Botany Text Book by V. Venkateswarlu | 7 00 |

### P U C Questions and Answers

| | |
|---|---|
| Indian History by S. Sundaram | 3 00 |
| Economics by A. V. Ranganathachari | 1 75 |
| Civics by Anjaneyulu | 2 75 |
| Book Keeping of General Commercial Knowledge by B. Govinda Rao | 3 00 |
| Physics by S. Ekambareswara Rao | 3 00 |
| Mathematics by B. Devadas | 4 50 |
| Chemistry by S. Sivaprasada Rao | 3 00 |
| Botany by P. V. Krishna Swamy | 2 50 |
| Zoology by B. Narayana Rao | 8 00 |

నా మొగుడూ వున్నాడు. మా అత్తా ఉంది. మళ్లా వచ్చి నా దగ్గర కూచున్నాడు. గుసగుస లాడటం మొదలెట్టాడు. నేను బెదిరిపోయి ఎర్రికేక లేసేశాను. నా నోరు నొక్కేశాడు. ఏడవటం మొదలెట్టాను. నా మొగుడు లెగిసిరాడే! తెగతాగి పడివున్నాడు. మా అత్త సరేసరి. అది తెలిసే వూరుకుంది"

"నోరుముయ్యే ముండా! ఎదవ గోలా నువ్వూను" అని ఒక్క కసురు కసిరింది పైగా.

"ఏ పూటేను. ఆ జులాయి ఎదవని నమ్ముకుని ఏం బావుకుంటావు?" అని బతిమాలటం మొదలెట్టాడు మా మావ.

నేను దెయ్యంలా కూర్చున్నాను. నాకేవీ తెలవలేదు. ఏడుపు కూడా రాలేదు."

రాధ ఆసక్తిగా వింటోంది కన్నమ్మ కబుర్లు—

"మీ అత్తకూడా ఎందుకిలా చేసింది?"

"తరవాత తెలిసిందమ్మా నాకు. అది దానికిష్టమైన వోళ్ళతో పోయేది. మొగుడు చూసీచూడనట్టూరుకుంటాడు."

"చాలా విచిత్రంగా వుందే" రాధ ఆశ్చర్యపడింది. కన్నమ్మ కొంచెం నొచ్చుకుంటూ— "ఎందుకమ్మా? అలాంటి కబుర్లు మీలాంటోరు ఇనకూడదు. పాపిస్టి బతుకులు మాయి."

"అబ్బే! ఫర్వాలేదు చెప్పు. అందరూ ఒక్కలా వుంటారా? ఎవరి ఇష్టం వారిది. నీ అత్తా మావా బాగానే వున్నారు. మధ్య నువ్వు నాశనం అయ్యావు. నీ మొగుడికెలా బుద్ధి లేదూ?"

"ఆడికి బాబు నెదిరించే ధయిర్యం లేదమ్మా! ఏదో వొంకపెట్టి నన్ను చావ బాదుతుండేవోడు. తాగినప్పుడు దగ్గిరకొచ్చేవోడు. తెలివిగావుంటే ఇసిరి కొట్టేవోడు. మా మావకి మరీ అలుసై పోయింది."

"కన్నమ్మా! అలాంటి నరకం ఎలా సహించావు నువ్వు? అసలు నీ మొగుడూ నువ్వూ వేరే కాపరం పెట్టుకుని నిక్షేపంలా వుండచ్చుగా?"

"అలాగే చెప్పానమ్మా! ఆడి చెవి కెక్కలేదు. ఇంటి కొచ్చేసరికి కక్కా ముక్కా వుడకేసి పెట్టేది అమ్మ. అర్థో, రూపాయో ఇచ్చేవాడు బాబు. ఉప్పు తేవాలనిలేదు. పప్పు తేవాలనిలేదు. పెళ్ళాం ముండ వుండనే వుంది పక్కలోకి. ఏబ్రాసిగా తిని తిరిగేవోణ్ణి వేరే సంసారం పెట్టమంటే వింటాడా? ఆడి ఆనూ పానూ తెలవకుండా అణ్ణి కట్టుకోటం నా వోళ్ళు చేసిన నేరం. రామలక్ష్మణులాంటి బిడ్డల్ని వొదులుకున్నాను. నా పాపం నేను అనుభవించొద్దా అమ్మా?"

"అన్నట్టు పిల్లల్ని ఎప్పుడైనా చూస్తూ వుండేదానివా?"

"నెల్లాళ్ళకో - రెన్నెల్లకో - ఏబజారునో తారస పడేవోరు. అస్తమానం కనపడితే బెంగ పెట్టుకుని ఏడుస్తారని నేనే తప్పుకునేదాన్ని. ఆళ్ళిద్దరూ మా అన్న దగ్గిర బాగానే వున్నారు.

ఈ మూడో పిల్లోడు కడుపులో పడ్డాకేనమ్మా నా బతుకు బజారుకెక్కింది. ఈ కబురు చెప్పబోతే చీదరించుకున్నాడు నా మొగుడు.

"కడుపొచ్చిందట. కడుపు. నీకూ నాకూ ఏం సమ్మంధం? ఎవడి దగ్గిరికి పోతావో పో" అన్నాడు.

ఆ మాటల్తో మా మావకి కోపం వచ్చింది. "ఏంరా పేలుతున్నావ్? దాన్ని కట్టుకున్నది నువ్వా? నేనా?" అన్నాడు బుజాలు తడుముకుంటూ.

"అది నీకే తెలవాల" అని కస్సుమన్నాడు కొడుకు. ఇద్దరూ మాటా మాటా అనుకుని - కలబడి తన్నుకో బోయ్యారు. ఆళ్ళూ ఈళ్ళూ వొచ్చి ఇడదీశారు. ఆ రేత్రికి రేత్రి ఇంట్లోంచి ఎళ్ళిపోయాడు నా మొగుడు. ఒక నెల్లాళ్ళయినా తిరిగిరాలా. మా అత్తకి నేను ఇంట్లో వుండటం ఇష్టంలేదు. "ఇంకా ఇక్కడే మొగుడున్నాడని కూర్చున్నావే?" అని తిట్టిపోసేది. ఆ ఇంట్లో ఉండటం నా కిష్టం లేనే లేదు. ఇంకెక్కడికెళ్ళను? దారీ తెన్నూ లేదు.

మా అత్త ఒకరోజు మా మావా నేనూ గదిలో వుండగా బయట గొళ్ళెం పెట్టి పదిమందినీ కేకలేసి - రెండు చేతుల్తోటీ జుట్టు పీక్కుని ఏడుస్తూ— "చూశారా? చూశారా? ఈముండ... నా మొగుణ్ణి. ఇంతన్యాయం ఎక్కడేనా ఉందా?... మీరన్నా బుద్ధి చెప్పండి" అంటూ అరవటం మొదలెట్టింది.

అందరూ నన్ను పురుగుని చూచినట్టు చూశారు— "ఏ కొంపాయ్యేకాలం? కళ్ళు పోతాయే" అన్నారు. తలో మూలా మయ్యబట్టేశారు. "నా ఇంట్లో ఉంటానికి ఈల్లేదు. ఎక్కడికి పోతావో పో" అని మా అత్త నాకొప్పట్టుకుని కోకలు తెచ్చి మీద పడేసింది.

నేనక్కడే కూలబడ్డాను. ఎవరి దారిన్ని ఆళ్ళు పోయారు."

"మళ్ళా మీ అన్న దగ్గరకే వెళ్ళ లేకపోయావా?"

"ఎళ్ళానమ్మా! నాకింకెవరున్నారు? ఆడు నన్ను చంపేసినా మంచిదే అని ఎళ్ళాను - ముందు నాగుమ్మందిగి నించోమన్నాడు."

"అబ్బ! అంత కఠినంగా ఎవరైనా ఉంటారా? మనిషికి జాలీ దయా ఉండక్కర్లేదా?"

"నాకు నిజం. మీ కబద్ధం. మా అన్నలాంటి కర్కోటకుడెక్కడా వుండడు. నన్ను ఇంట్లోకి రానిచ్చి పీకపిసికి చంపేసినా బాగుండునమ్మా!"

"తర్వాత ఎక్కడికెళ్ళావు?"

"గంగమ్మ అని ఒకావిడ ఆళ్ళింటికి నన్ను చేరదీసింది. గంగమ్మకి పిల్లల్లే

రమ్మా! ఎప్పుడో రెండు కడుపులొచ్చి పోయినాయంట. తరవాత మనిషి వూరి పోయింది. బండిలాగయింది. పిల్లలు పుట్టరని డాక్టర్లు కూడా చెప్పినారంట... అందుకని మొదట్లో నన్ను కనికరించి చేరదీసి నా... తర్వాత; తర్వాత... నాకు పుట్టే పిల్లనో పిల్లోణ్ణో తను పెంచుకోవాలని ఆలోచించుకుంది. నన్నా అడిగింది– "అంతకంటేనా? నేను మాత్రం ఏ పెట్టి పెంచుతాను? అలాగే తీసకో." అన్నాను.

అప్పట్నించీ ఆ మొగుడూ పెళ్లాం నన్ను బాగానే చూసేవోళ్ళు. ముందు నాకు కూడెట్టేది. బజార్నుంచేదో వొకటి తెచ్చి పెట్టేది. అక్కడ చీపురు పుల్లక్కడ పెట్టనిచ్చేదికాదు. కన్న బిడ్డని చూసినట్టు చూసింది – గంగమ్మ మొగుణ్ణి – "అన్నా" అని పిల్చేదాన్ని. ఆడుకూడా – "చెల్లెమ్మా!" అనేవోడు. భగవంతుడు నన్ను సల్లగా చూశాడనుకున్నాను.

కన్నమ్మ చెప్తూనేవుంది. రాధ ఆలోచనల్లో మునిగింది – కన్నమ్మ చెప్పకుండానే తర్వాతేవయిందో తెలుసుకోవాలని–ఎవళ్ళో చేదీశారంటోంది. ఈ పిల్లాడేవిటి? ఈ వీధుట్టుకు తిరగడం ఏమిటి?

"పిల్లోణ్ణి గంగమ్మకివ్వలేదా?" అంది గబుక్కున. కన్నమ్మ ఎందుకో దిగాలుపడిపోయి వూరుకుంది. "అమ్మా! ఏంటి సెప్పమంటారు? నాకు నిజెం, మీ కష్టం. ఇల్లుదాటిబయటికెల్లిన ఆడదంటే గుడ్డవిప్పుకుని బజార్లో తిరిగేదాన్తో సమానం. అది మంచి ముండా? చెడ్డ ముండా? అని చూడరు. రాంబందు పీక్కుతిన్నట్టు పీక్కుతినాలని ఎగబడతారు.

కడుపుతో ఉంటేమాత్రం కాళ్ళుచాపుకూర్చుంటే జరుగుతుందాఅని ఏదో ఒక పనిలో కెళ్ళేదాన్ని. అమ్మా! ఈ ప్రపంచకంలో నాలాంటి ఆడముండ కెక్కడ దిక్కుంది? నేనేటంత అందగత్తెనా? మిడిసిపడి పోతున్నానా? అసలు మొగోళ్ళకి అందవూ అక్కర్లేదు, చందవూ అక్కర్లేదమ్మా! ఎవతో ఒకతి ఆడది కావాలి. కూలిపనిలో కెల్తే యజమానులు – తాపీ పనిలో కెల్తే మేస్త్రీలు— పొలం పనిలో కెల్తే కావందులు–ఇక్కడేంటి – అక్కడేంటి–ఈ ళ్ళేంటి ఆళ్ళేంటమ్మా... మొగోడి అండ లేని అడది ఎవడికో ఒకడికి తలొంచాలిగానీ. లేకపోతే బతకలేదు. పిచ్చికుక్కని తరిమినట్టు తరిమి కొడతారు – ఒక్క మాటినమ్మా! "అన్నా! అన్నా!" అని పిల్చేదాన్ని. "ఏంటీ చెల్లెమ్మా!" అనే

గ్రామ్స్ : "POORNA" ఫోన్సు : 2343 రెండు లైన్లు.

# మీరు విశాఖపట్టణమునకు విచ్చేసినప్పుడు

# హోటల్ పూర్ణాకు

# దయచేయండి

* బాత్ అండ్ లావ్‌తో కలిసివుండి, ఆధునిక వసతులు కలిగిన గదులు, ఎయిర్ కండిషన్డ్ గదులు, ఫ్యామిలీ గదులు, కార్లు నిలుపుకొనుటకు స్థళము కలవు.
* పార్టీలు ఏర్పాటు చేసుకొనుటకు మంచి స్థళము కూడా కలదు.
* విశాఖపట్టణములో 26 రూట్లలో నడిచే బస్సుల స్టాండింగ్‌కు అతి సమీపములో నున్నది.

కావలసిన వారికి టూరిస్టు సదుపాయములు కూడా సమకూర్చబడును.

పోడు. అలాంటోడు – గంగమ్మ ... గుణం చెశాదో తెలుసా అమ్మా? పు... తొచ్చేదాకా వూరుకున్నాడు... జా... నే పుట్టాడు పిల్లోడు. గంగమ్మ ఆణ్ణి ... రెంగా చూసుకుంటూ వుంది.

నెల్లాటిందో లేదో ఒకనాడు గంగమ్మ వెళ్ళింది – సందాలగ్గాని రానని చెప్పింది. నేనొంటిగా వుండాను. పిల్లోడికి నీ...శాను. ఆణ్ణి పక్కలో ఏసుకుని ప...కున్నాను. ఇనుకట్టింది. మెలుకువొచ్చి చూద్దును గదా... ఆడు... జుట్టు...చెయ్యేసి తలదగ్గర కూచుని ...వ్వుతున్నాడు.

నా వొళ్ళు జల్లుమంది – "ఇదేటా అన్నా?" అంటూనే కంగారు పడి...సి పోయాను. ఆడింకా దగ్గిర కొచ్చాడు — "అదిరాదు! లేయే ఏంటి భయ...?" అన్నాడు. నాకంతా అర్దమయి పోయింది.

వుట్టెడు దుఃఖంవొచ్చేసింది "అన్నా! అన్నవనుకుంటున్నాన్రా! నీ కళ్ళు...తాయిరా!"

"ఓస్! కళ్ళెందుకు పోతాయేం! ఒకమ్మకి పుట్టామా? ఒక బా...కి పుట్టామా? పిలుచుకుంటేనే తోడబుట్టినోళ్ళం అయిపోతామేంటే?" అన్నాడు. నేను ఏడుస్తా కూచున్నాను.

ఆడి వుసార తాపోయింది. నాకు కోపం వొచ్చింది "ఏంటి కన్నమ్మా! పిచ్చిమ్మోరిలా మాట్లాడతావేంటి? నీ మావకన్నా తీసి పోయానేంటి?" అన్నాడు ఎటుకారం చేశాడు. నేనొప్పుకోలా. దగ్గిరకూచుని నెమ్మది...ద చెప్పాలని చూశాడు.

"నా దగ్గిరుంటే నీకే వీలోటుండదే! కూడూ – గుడ్డా పూచీ నాది నా మాటనే! తప లేదే. నీకు మాత్రం వయసు లేదా ఉప్పూ కారం తినటం లేదా? మారు మనువు లేపోళ్ళం మనం ఎవడు కాదంటాడే?"

"అన్నా నీకు దణ్ణం పెడతాన నా పూసెత్తకు. మీరే తల్లీ దండీ అనుకుని మీకాడ పంచన పడున్నాను. నీకన్నతుల్యము కో. నీ అప్ప చెల్లెళ్ళనుకో నీ కాళ్ళకి దణ్ణం పెడతాను నా ... ముఖం చూడు..." బావురుమని ఏడుస్తానే – ఆడి కాళ్ళట్టుకున్నాను.

ఇసురుగా ఇదిలించుకుని ... పోయాడు. కుప్పలా కూలి కుమిలి పోయాను.

సందాలకే గంగమ్మొచ్చింది. గంగప్పా! "అని దాన్ని చుట్టబెట్టుకుని ఏడ్చేద్దామనుకున్నాను. "ఏంటైందికన్నా?" అని అడిగితే ఏంచెప్పాల? ఆణ్ణిద్దరూ కుమ్ముకాడుకుంటారు. తెలిసో తెలవకో వాగాడు ఎదవ. పోన్లే, ఆడి పాపం ఆడిదే. ఆళ్ళ కాపరంలో నేనెందుకు చిచ్చు పెట్టాల? ఆడుసేసిన తప్పు ఆడే తెలుసుకుంటాడు – అని నాలో నేను సవర్దించుకున్నాను.

"ఏంటే కన్నమ్మా అలాగున్నావ్?" అంటే "ఏంటీ లేదే! నిద్దరోయాను" అన్నాను. "నీ ముకం సంతకెల్లా! నీకేం పోయే కాలవేసి. పచ్చి బాలెంతరాలివి. పట్టపగలు నిద్దరోతావా? వాతం కమ్ముకొస్తే ఏంటవుతావే?" అంటూ ...కలేసింది.

అంత మంచి మనిషి గంగమ్మ. దాని కడుపులోది తీసి నా కడుపులో పడకది. నా పిల్లోణ్ణిచూసుకుని నా కన్నా ఎక్కువ అదే మురిసి పోతది.

అమ్మా! అలాంటి దానికి నా మీద కోపం వచ్చి తన్ని తగిలేసిందంటే నా ... రాత కాక పోతే మరేంటి? – కన్నమ్మ చెప్తోందంతా రాధకి ...త్త ప్రపంచంలా వుంది పనిపాటులు చేసుకుంటూ బతికే తక్కువస్థాయి వాళ్ళంతా ఇష్టంవచ్చినట్టు తిరుగుతారనీ – వాళ్ళకి గుణం, గుట్టూ వుండవనీ... ఎందుకో అలా అనుకునేది రాధ. కాని... ఈ కన్నమ్మ?

"ఊఁ గంగమ్మ కెందుకు కోపం వచ్చిందే?"

"దానికేంటి లేమ్మా! ఎవళ్ళకైనా కోపం వస్తది అసలు తప్పు నా మనసులో ముక్క దాని చెవులో పూదేశాను కాను. ఆ ముక్కే ఆడి అడిగింది– "నువ్వంత ఇల్లాలివైతే మొదట్లోనే నాకెందుకు చెప్పలేదూ?" అని నిలదీసడిగేసింది. నేను చెప్పక పోటమే ఆడికి లోకువైపోయింది. నా కిష్టం ఉండే బెట్టు చేస్తన్నాననుకున్నాడు. చూడమ్మా ఎలా గొచ్చిందో కత."

"అయ్యో! పిచ్చిముండా!" అనుకుంది రాధ.

"వాడు మళ్ళా ఏమైనా అన్నాడా?" అంది పైకి.

మళ్లా ఏంటమ్మా? నించోనిచ్చాడా? కూచ్చోనిచ్చాడా? గంగప్ప కనుమరుగైతే చాలు నా కొంగట్టుకులాగేవోడు. చెయ్యట్టుకుగ్గేవోడు, ఏం చెయ్యాలో తోచేదికాదు. గంగప్ప చూస్తాదని భయం. మీకబద్దం. నాకు నిజం. గుప్పిట్లో ప్రేణాలెట్టుకున్నా ననుకోండి – పాపం ఎన్నాళ్ళు దాగుద్దమ్మా? భళ్ళున బద్దలవదా? ఒక నాడు ... సందేల ... చీకటి చీకటిగా వుంది. దొడ్లో జీరపాదు ఎనక్కెళ్ళాను. దడిమీద పిల్లోడి గుడ్డలారేశాను గాలికి. ఎనక్కి తిరిగిచూద్దునుగదా ఆడు. అమాంతం కావిలేసుకున్నాడు. – "ఇదుగోనే! రయికలగుడ్డ కొనుక్కోయే!" అంటా యిచ్చు రూపాయిబిళ్ళ నా గుప్పిట్లో పెట్టాడు.

దేవుడా! ఇదేం ప్రారబ్దంరా – నా కాళ్ళు గజగజవొణికిపోయాయి. నోట్లోనుంచి మాట రాలేదు. పిచ్చి పట్టిన ముండలాగ నించున్నాను. ... అదుగో నమ్మా! అప్పుడే ... చూసేసింది గంగమ్మ ముందు తెల్లబోయింది. తరవాత వురిమి చూసింది. తలకొటించింది. గబగబా యింట్లోకెళ్ళిపోయింది. దాన్ని చూడగానే వుండేలు చూసిన కాకిలా మాయమయ్యాడు ఎదవ నేనొక్కదాన్నీ చిక్కిపోయాను – బిక్కచచ్చి నించున్నాను.

లోపలికెళ్ళిన గంగమ్మ పిల్లోణ్ణి తీసుకొచ్చి నా కళ్ళముందు మట్టిలో పడేసింది. – "నాకు పిల్లా వొద్దు, పీమూ వొద్దు తల్లీ! ఇలా ఒతకనియ్యి. నీ

దారిన నువ్వు దయచెయ్యి.' అనేసింది మంటిపడిపోతూ.

'అప్పా!' అని దానికాళ్ల మీద పడిపోయాను – 'నా మాట నమ్మే అప్పా! నేనేపాపం ఎరగనే! దేవుడి తోడే! నేనెప్పుడూ ఒప్పుకోలేదే!' అని ఎంత చెప్పినా నమ్మదే!

'ఛీ! ముండా! రంకు నేర్చిందానివి బొంకనేరవ్వా? నీ లొసుగు లేకుండా ఆడు నిన్ను కావిలేసుకున్నాడా? ... ఎంత గుండెల్దీసిన బంటువే! ఇశ్వాసం వుందంటే నీకు? కన్నోళ్ళు, కట్టుకున్నోళ్ళూ – తగిలేస్తే చేరదీశానే ముండా! నా కడుపు కట్టుకొని నిన్ను మేపానే ముండా! కుక్క నీసుకొచ్చి సిమ్మాసనం ఎక్కించానే ముండా! 'చెల్లెమ్మా! చెల్లెమ్మా!' అని పిలిచేవోణ్ణి లొంగదీసుకుంటావా? కళ్ళు పేలి పోతాయే! కుష్టు రోగంతో కుళ్ళి పోతావే!...' ఒకమాట కాదు, ఒక తిట్టుకాదు. గుండెలు కరిగేలా రంకెలేస్తూ ఏం పేలిందో పేలింది.

మట్టిలో దొల్లుతూ పిల్లోడి ఏడుపు – గంగప్ప తిట్లు. – బొబ్బెట్టి పిలిసినట్టే మూగేశారు మూక.– "ఎంటే గంగమ్మా? గోలేంటే? పిల్లోడి కేంటయ్యిందే?" అని పలకరింపులు. నాగుప్పిట్లో రూపాయి నా గుప్పిట్లోనే వుంది. పారేస్తే నిజంగా తప్పుడుముండ నంటారని అలానే పట్టుకున్నాను.

నాచెయ్యి లాగి రూపాయిబిళ్ళ అందరికీ చూపించేసింది గంగమ్మ – "చూడండర్రా! మీరందరూ బాగా చూడండి. ఇది ఎన్నాళ్ళనుంచి సాగుతా వుందో ఆ గంకే. ఈముండకి నోటినిండా గడ్డె [illegible]" అని పోట్లు పొడిసింది.

నామాటఇన్నవాళ్లు వొక్కళ్లూ లేరు. కసుల్లా పొడిశేశారు."

"ఇంకాకొయ్యలానిలబడ్డావెందుకూ? దారి పట్టు" అంది గంగమ్మ చేతులు జాడిస్తానే. నామీద నమ్మకం పోయిం. తర్వాత దాన్ని గడపలో రోజులెలా గడుపుకోను? మొగుడలాగ – పెళ్ళామి లాగ.

"పిల్లోణ్ణి తీసేసుకో గంగప్పా! ఒక్కదాన్నీ ఎటో పోతాను." అన్నాను ధయిర్యం తెచ్చుకుని. ససేమిరా ఒప్పుకోలేదు. ఏడ్చాను. మొత్తుకున్నాను. వొద్దుగాక వొద్దంది – అప్పుడాణ్ణి బుజంమీద పడేసుకుని... పుట్టెడు చీకటి నెత్తినేసుకుని – బయటపడ్డాను ... చేతిలో రూపాయి పురుగులా మెదిలింది. ఇసిరి పారేదాననుకున్నాను – కళ్ళ కదుకొని బొడ్లో దోపుకున్నాను... "కన్నమ్మ కళ్ళలోంచి కన్నీళ్ళు బొటబొటా రాలి పడ్డాయి. చెప్పిన చరిత్రంతలోనూ సగం మాటలు ఏడుస్తూనే చెప్పింది. చెప్పలేక కొంత కొంతసేపువూరుకుంటూ వూరుకోలేక ఏడుస్తూ చెప్పింది.


పిల్లల చదువులు!

శ్రీ గిరిజా గైడ్సు

3, 4, 5 తరగతులకు

ప్రతి తరగతి గైడ్సునందు అన్ని సబ్జక్ట్సు ఉంటాయి.

వెల: రు. 1-00; రు. 1-50; రు. 2-00

పబ్లిషర్సు:

శ్రీ గిరిజావాణి పబ్లిషర్సు,
విజయవాడ-1.

రోధ వారించలేదు. ఏడవనిచ్చింది. ఏడవటం కూడా మానేస్తే ఇక దానికున్నదేవిటి ?

'పోన్లేలే కన్నమ్మా! జరిగిపోయింది తల్చుకుని ఎంతకాలం ఏడుస్తావు? కష్టాలు మనుషులకి రాకపోతే మానులకొస్తాయా? ఊరుకో' అని ఓదార్చింది కొంత సేపటికి.

కన్నమ్మకూడా కొంత తేలికపడింది– 'అమ్మా! రెండు నెల్ల పొద్దయింది. బిడ్డని ఒళ్ళో పెట్టుకుని పక్షి తిరిగినట్టు తిరుగుతున్నాను. కడుపునిండా కూడు లేదు. ఒంటినిండా గుడ్డలేదు. రెక్కలకష్టం చేసుకుని బతుకుదావన్నా దారి లేదు. మొగోడి మొకం చూస్తే చాలు భయం పుడతావుంది. ఆడ తల్లులికూడా కనికారం లేదు. మొహంమీద నవ్వినోళ్ళే గానీ పన్నెత్తి పలకరించినోళ్ళు లేరు. అమ్మా! నేనేనాడు పూజ చేశానో మీ గడప తొక్కాను. తిండీ – గుడ్డా దొరికింది. గుండెకుదటపడింది' కన్నమ్మ చెప్పిందంతా వింటే రాధకో విషయం అంతుపట్టలేదు – అసలిన్ని బాధలెందుకు పడాలి? ఎలాగూ రెండు పెళ్ళిళ్ళు చేసుకుంది. ఇంకా ఏ నీతినియమాల కోసం మడికట్టుక్కూర్చోవాలి ?

—'కన్నమ్మా! నాకు తెలీక అడుగుతాను... ఎవడైనా మంచివాణ్ణి చూసుకుని వాడి అండన ఉండిపోకూడదా ? ఎంతకాలం ఇలా గడుస్తుంది నీకు ? మీ కులంలో తప్పేం లేదుగా ?'

కన్నమ్మ తెల్లబోయింది – ఇంత మంచి తల్లి ఈ ముక్క అడిగిందేంటా అని. కొంచెం సేపు మాట్లాడకుండా కూర్చుంది – 'నీకు తెలవదమ్మా! ప్రపంచకంలో మంచోడెవడు? మొగోళ్ళు తన తల్లీ – తోడబుట్టిందీ తప్పితే మిగిలిన ఆడోళ్ళందరూ పక్కలోకి రావాలని వుబలాటపడేవోళ్ళేనమ్మా! తగులుకున్నోడు నిరవాకం చేస్తాడా? నాలుగు రోజులుంచుకుని తన్ని తగిలేస్తాడు. మళ్ళా నా కడుపూ – నేనూ మిగిలేయాలు. లోకులు నా మొహం మీంద ఉమ్మేస్తారు. ఆ బరువంతా నా కెందుకమ్మా? ఈ మొగోళ్ళనీ నమ్ముకు నీ నా వొళ్ళెందుకు గుల్ల చేసుకోవాల? నా రెక్కలు నాకున్నాయి. మీలాంటి తల్లులెందరు లేరు? ఇయ్యాళ గాక పోతే రేపైనా నా గుణం తెలవదా? మీ పాదాల దగ్గిరే పడుంటాను.'

'అహా! మనిషి పశువై పోవలసిన ఎన్నో పరిస్థితుల్లో చిక్కుకుని కూడా ఇంకా ఈ మనిషి మనిషిలా ఎలా వుండగలిగింది ?

కన్నమ్మ ఒళ్ళో పాలుతాగుతోన్న కొడుకుని ముద్దులాడుతూ నవ్వింది– 'ఈణ్ణిస్తే అరొంద రూపాయలిస్తానన్న దొరసమ్మ... అమ్మో! నా గుండెల్ని కొరుక్కుంటాను గనీ నా బిడ్డనిచ్చేసుకుంటానా? ఈడికీ నాకూ ఏనాటి సమ్మంధవో! అందుకే గంగమ్మకా బుద్ధి పుట్టింది – పెద్ద కొడుకుల్నిద్దర్నీ వొదిలేసుకున్నాను. నాలుగేళ్ళు కష్టపడి ఈణ్ణి పెంచుకున్నానంటే — ఈడు పెద్దోడై నన్ను పెంచడా? – ఆనాడు గుమ్మంలోకొచ్చి నిలబడితే మీలాంటి బిడ్డని చూసి చేరదీశారు గానీ నేనొక్క దాన్నే అయితే ఛీ పొమ్మనరా? ఈడే నాకు దిక్కమ్మా! ఈడే! చూడండమ్మా! ఎలా నవ్వుతన్నాడో నన్ను చూసి...' కన్నతల్లి మురిపం అది.

'ఇంత పసిగుడ్డుని పెట్టుకుని రైలు పట్టాల మీద కూర్చున్నావు కదూ ఛస్తానని? నీ దుంపతెగా!' నోటిదాకా వచ్చిన మాటలు ఆపుకుంది రాధ దాని ఆనందంలో నీళ్ళు చిమ్మలేక.

'అవును గానీ కన్నమ్మా! మొగోడి మొహం చూస్తేనే భయం వేస్తుందన్నావు కదా? మొగాళ్ళందరూ అంతే నంటావా?' పెద్దింటి వాళ్ళూ ... చదువుకున్న వాళ్ళూ కూడా అంతేనంటావా?' కుతూహలంగా అడిగింది రాధ.

'ఏదో వాగేశాను లేమ్మా! అందరూ అలాంటోళ్ళయితే లోకం తల్లకిందులై పోదా? ... ఎక్కడో వుంటారు రాములోరి లాంటి బాబులు. వుండనే వుండరా?' అని ఎదురు ప్రశ్న వేసింది.

రాధకి చాలా సంతృప్తి కలిగింది– 'ఎక్కడో ఏమిటి? నా మొగుడే రాముడు' అందామనుకుంది గర్వంగా.

నిజానికి రాముడి పాత్ర రాధ కిష్టమైంది కాదు. కానీ – రాముడు ఏక పత్నీ వ్రతుడంటారే! – అందుకే మొగుణ్ణి రాముడితో పోల్చుకోవటం.

సత్యన్నారాయణకి – 'చాలా మంచివాడన్న' పేరుంది. ఈ 'చాలా మంచి' ఒక స్వభావం గురించే కాదు. శీలం గురించికూడాను. పరాయి ఆడవాళ్ళతో ఎప్పుడూ చొరవగా మాట్లాడడు. దొంగ చూపులు చూడడు. చెడు సంబంధాలు పెట్టుకోగా ఎవ్వరూ చూడలేదు. 'సత్యన్నారాయణా? ... ఈ కాలంలో వుండదగ్గవాడు కాడు' అన్న విమర్శ కూడా వుంది. — అందుకే రాధకి కన్నమ్మ మాటలు చాలా నచ్చాయి–మంచివాళ్ళే లేకపోతే లోకం తల్లకిందులై పోతుందట – నవ్వొచ్చింది రాధకి. ఈ లోకం సత్యన్నారాయణ బరువువల్లే ఇలా నిల్చి వుందో ఏమో?

* * *

అన్ని అనుభవాలతో తల పండిన కన్నమ్మయినా మంచి మొగాళ్ళుంటారని ఒప్పుకుంది గానీ లీల ఒప్పుకోలేదు.

లీల కాలేజి చదువు అర్ధాంతరంచేసి పెళ్ళి చేసుకుంది. రాధ మరో ఆరు ఎక్కువ చదివి ఆ పనే చేసింది. వాళ్ళిద్దరూ స్నేహం మర్చిపోలేదు. పరిస్థితులు కూడా కలిసివచ్చాయి. ఇద్దరూ ఆఖరి సారిగా కలుసుకుని ఏడాది పైనే అయింది. అప్పుడు చాలా కబుర్లు చెప్పుకున్నారు. ముఖ్యంగా సంసారాలగురించీ, మొగుళ్ళగురించీ. కిరసనాయిల్ డబ్బా ఎన్నాళ్ళు వస్తుందో చెప్పుకున్నారు. సంవత్సరానికి ఎన్ని చీరలు చిరుగుతాయో — ఏ చీరలు బాగా మన్నుతాయో వాదించుకున్నారు. పిల్లలెలా చదువుతారో – ఎంతెంత తెలివైనవాళ్ళో ముచ్చటించుకున్నారు. అంతవరకూ

అతిశయాల్లేకుండా నిజాయితీగా మాట్లాడుకున్నారు.

"మీ ఆయన మంచివాడేనా ?" హఠాత్తుగా అడిగింది లీల.

"అదేమిటే! కొత్తదానిలా అడుగుతున్నావు. మా ఆయన సంగతి నీకు తెలీదా ?" అంది నవ్వి రాధ.

"అదికాదులే. ఈ ఏడాదిలో నీ అమూల్యాభిప్రాయం పరివర్తన చెందిందేమోనని."

"మా ఆయన ప్రవర్తన మారనంత కాలం నా అమూల్యాభిప్రాయం పరివర్తనచెందే ఖర్మేమిటీ ? అటు సూర్యుడు ఇటు పొడవాలిగానీ ఆ రెండూ జరగవు."

"అబ్బో! ఏమిటో ఆ గ్యారంటీ ?"

"నమ్మకమే. లేకపోతే సంసారాలెలా చెయ్యగలం ?"

"పాపం చక్కగా చెయ్యొచ్చు. కూడూ, గుడ్డా దొరుకుతోంటే సరి."

"ఏడిశావులే. బొత్తిగా పశువుగా మాట్లాడకు. కూడూ గుడ్డా కోసమా పెళ్ళి చేసుకున్నది ?"

"మరెందుకటా ?"

నవ్వేసింది రాధ—"ఒసే లీలా! మీ ఆయన ... ఎప్పుడో ఏదో చేశాడని... పాపం నీదగ్గిర తప్పుకూడా ఒప్పేసుకున్నాడు కదే ?..."

"ఆ తప్పే మళ్ళా మళ్ళా చేస్తే... ?"

"ఎందుకు చేస్తాడేవిటీ ? ఆ మాత్రం బుద్ధివుండదూ ?"


"మొదట చేసింది బుద్ధిలేకేనా ? ... రాధా! నువ్వు అమాయకంగా వున్నావో—అజ్ఞానంగా వున్నావో నాకు తెలీదుగానీ ... మొగవాళ్ళ గురించి నీకేమీ తెలీదు. వాళ్ళు మనలా వుండరు. వుండాలని అనుకోరు. ఎవడైనా వుంటే పరిస్థితులు కలిసిరాక, అంతకుమించి వాడొక ధర్మానికి కట్టుబడిక ాదు. వాళ్ళు తెలిసి చేస్తో నేవుంటారు. మనం భరించి సహించలేమని - మనకి చెప్పరు.

...గాంటీదైతే అమాంతం గుండెపగిలి ...రుకుంటుంది."

"ఏం? నువ్వయితే మాత్రం? మురిసి ...స్తావా ?"

"మురిసి చావకపోయినా - గుండె ...యిచేసుకోగలను. నా బుర్రంత ...న్నితమైంది కాదులే."

రాధకేం నచ్చలేదు. కొంచెం కోపం ...డా వచ్చింది — "మనుషులు వాళ్ళ ...నుభవాల ప్రకారం ...త్రాలు తయారు చేస్తారు. ...ుసా నీకు ? నీ మాటలే ...మ్మమంటావు గానీ నా మాట ... విలువ యివ్వవేం ? భార్యల్ని ...మించి జీవితమంతా ఒక్క భార్యతో ...జాయితీగా బ్రతికే మగవాళ్ళు చాలా ...ంది వుంటారు."



లీల నవ్వి "ఎప్పుడైనా నీ మొగుడు ...కు ద్రోహంచేస్తేకూడా ఈ మాటలే ...ంటావా ?" అంది.

"ఆఁ అంటాను. లోకం అంటే నా ...ఒక్కరేనా ఏమిటి ? నాకు మంచి జరిగితే ...ంచీనూ, చెడ్డజరిగితే చెడ్డానా ?"

లీల సంభ్రమంగా చూసింది-"రాధా! ...గా కోపం వచ్చిందా ? నిజంగా ...వ్వంత సుఖంగా బ్రతుకుతున్నావంటే ...కు సంతోషంకాదా ? నేనుమాత్రం ...ూర్భురాలినా ? అందర్నీ ఎందుకు శంకి...ాను ? సాధారణంగా మొగవాళ్ళెలా ...ంటారో చెప్పాను—మీ ఆయన ...ాలా వుత్తముడని నాకూ తెలుసు."

"మా ఆయన్ని పొగడ్డానికేవిలే ?... ...ా ఆయన మాత్రం... ?"

"నీకు తెలీదులే. ఆయనంటే నాకు ...నుమానం లేకపోయినా నమ్మకంలేదు. ...నస్సు తెగపీకుతోన్నా పెళ్ళానికి జడిసి ...నస్సు మళ్ళించుకోవటం కూడా ఒక ...ంచితనమేనా ?—అసలు పెళ్ళాంమీద ...పేమవల్ల పరాయి ఆడదానిమీదకి ...నస్సు పోకుండా వుండాలి. ఏం ? ...నం వుండలేదూ ? అవకాశాలు ...కేనా ? మనలా మొగాళ్ళు వుండ ...ాడదూ ?"

"అదిగో! మళ్ళా మొదటి కొచ్చ...న్నావ్. వున్నారు బాబోయ్ అంటు...న్నానా ?"

నవ్వింది లీల-మనస్ఫూర్తిగా అంది- "నువ్వు చాలా అదృష్టవంతురాలవే."

రాధకి తన అదృష్టాన్ని తల్చుకుంటోంటే చాలా తృప్తి-గర్వం. సుఖపడుతున్నామని తెలిసి సుఖపడటం ఎంత హాయి!

★ ★ ★

కన్నమ్మ వచ్చి నెల దాటింది. పూర్తిగా యింట్లో మనిషిలా కలిసి పోయింది. ఇంట్లో సమస్తమైన పనులూ కన్నమ్మే చేస్తుంది. రాధ రెండు పూటలా-కూరలపని మాత్రం చూస్తుంది. ఇహ తర్వాత ఇక్కడ చెంబు అక్కడ పెట్టే పనివుండదు. చీకట్నే అంట్లు తోమటం దగ్గర్నుంచీ-ఇళ్ళూ-వాకిళ్ళూ-పిల్లలకి రెండు పూటలా స్నానాలూ-పానాలూ - బట్టలుతుకూ - మర్నాడు టిఫిన్‌కి పిండి రుబ్బటం - ఇదీ అదీ అనకుండా-బద్ధకం ఎరక్కుండా-పనివున్నంత సేపూ పూర్తిచేసికానీ కూర్చోదు కన్నమ్మ. రాధ మందలించినా వినిపించుకోదు. తను అంత సోమరిగా కూర్చోటంకూడా చిరాకుగానే వుంది రాధకి— పుస్తకాలు చదువుకోవటం తప్పితే మరో కాలక్షేపం లేదు.

కన్నమ్మ కొడుకు కొంచెం ఒళ్ళు చేశాడు. బోర్లాపడుకుని పొట్ట మీద పాకుతూ యిల్లంతా తిరుగుతాడు.

కన్నమ్మ గురించి - పూసగుచ్చినట్టు కాకపోయినా - అప్పుడప్పుడూ ఒక్కో కబురు చొప్పున చాలా సంగతులు చెప్పింది రాధ సత్యన్నారాయణకి— "పాపం ... చాలా చికాకులుపడింది. ఇన్నాళ్ళకైనా మంచి యిల్లు దొరికినందుకు... అదృష్టం అన్నంత మురిసి పోతోంది."

"మంచి యిల్లంటే ?"

"ఏమో! నాకేంతెలుసు ? అది అన్న ముక్క మీతో అన్నాను" అంది రాధ గడుసుగా.

కష్టపడి చాకిరీ చేస్తోందేమో కాస్త నిశ్చింతగా వుంటే. లేకపోతే వసం మాత్రం ఆదరిస్తామా?" అన్నాడతను నిజాయితీగా.

రెండు మూడుసార్లు వెంకడికి కట్టే పాలువిరిగిపోతే సత్యన్నారాయణకాకి వుంచిన పాలు యిచ్చేసిందిరాధ. సత్యన్నారాయణేమీ విసుక్కోలేదు సరిగదా "పోనీలే-చంటిపిల్లాడికి మాత్రం పాలు లేకుండా చెయ్యకు. అంతకన్నా పాపం వుండదు" అన్నాడు. భర్త కారుణ్యానికి రాధ ఎంత మురిసిపోయిందో రాధకే తెలుసు.

★ ★

వారం రోజులనుంచీ కన్నమ్మకి పొడి దగ్గులా వస్తోంది.

ఒకరోజు రాత్రంతా నిద్రపోకుండా దగ్గుతూనేవుంది. తెల్లారేసరికి జ్వరం తగిలింది. చలి కుదుపు వచ్చింది. అయినా నెమ్మదిగా లేచి పాచిపనులు చేసింది.

రాధ కన్నమ్మకి కాఫీ యిస్తూ అడిగింది — "రాత్రి ... నువ్వు చాలా దగ్గినట్టున్నావ్ కదూ? నాకు వినిపిస్తూనే వుంది."

"అవునమ్మా! అదే పోద్దని నిద్ర రుకున్నాను. దగ్గొచ్చినా బిగబట్టుకున్నాను కాను. రేత్రంతా జొరం, చలి. ఇంకా ఒళ్ళు ఎచ్చగానేవుంది. పొద్దున్న ఒళ్ళు తోముకుంటుంటే నెప్పురు [illegible] తిందమ్మా!"

రాధకి కొంచెం కంగారుపుట్టింది. "అయితే తొందరగా తెమిలి డాక్టరు గారి దగ్గరికి వెళ్ళిరా!"

"అబ్బె! ఎందుకమ్మా! కరకొక్కాయ..."

"నీ మొహం ... ఈ రోజుల్లో ఏదీ ముదరబెట్టుకోకూడదు. మాకు బాగా తెలిసిన డాక్టరుగారున్నారు. అన్నీ [illegible] చీటీరాసి యిస్తాను పట్టుకెళ్ళు. [illegible] కొనుక్కోమంటే మంగుల [illegible] కొను."—రాధ చెయ్యి [illegible] పట్టుకుని డాక్టరుగారికోవుత్తరంరాసింది.

క్లుప్తంగా కన్నమ్మని పరిచయంచేసింది— "చాలా మంచిమనిషి. ఎవ్వరూ దిక్కులేరు. మా యింట్లో వుంటోంది-మీరు కొంచెం శ్రద్ధగా ఎగ్జామిన్ చెయ్యండి. బిల్లు విషయం అంతా మా వారు చూస్తారు" అని రాసింది.

కన్నమ్మ జుట్టు గోళ్ళతో దువ్వి ముడేసుకుంది. గోచీ విప్పి కుచ్చిళ్ళు సరుకుంది-చీటీ అందుకుంటూ-"వెంకడిని తీసుకుపోతానమ్మా! ... అ ఏడిస్తే ... మీ పని..."

"వాడెందుకే తద్దినం నీకూ? నిక్షేపంలా పడుకున్నాడు. ఏడిస్తే పాలుపడతాలే. కొంచెం తొందరగా వెళ్ళు" -డబ్బులిస్తూ ఆస్పత్రికి వెళ్ళేవివరాలన్నీ చెప్పి కన్నమ్మని తొందరచేసి పంపించింది.

రాధ పనులన్నీ పూర్తిచేసి స్నానానికి వెళ్ళబోతోంటే రాగం అందుకున్నాడు వెంకడు. వాడికి పాలుపట్టి ఎత్తుకుతిప్పుతోంటే వచ్చింది కన్నమ్మ— వస్తూనే నవ్వు మొహంతో-"డాక్టరుబాబు ఎంత మంచోడమ్మా?" అంది.

"ఏం? ఏమైందేవిటీ? ఏమన్నారూ?"

"ఇంజీషనుచేశారు, మాత్తర్లిచ్చారు. మీకీ వుత్తరం యిమ్మన్నారు." కన్నమ్మ కొంగున కట్టుకున్నవుత్తరం విప్పి యిచ్చి కొడుకుని అందుకుంది. రాధ గదిలో కెళ్ళి వుత్తరం చదివింది-కన్నమ్మ జబ్బు గురించి కొంచెం జాగ్రత్తగా వుండాలని హెచ్చరిస్తూ రాశాడు డాక్టరు

—"రక్తపరీక్ష చేయాలి ఎక్స్‌రే తీయించాలి. అంతవరకూ రిజల్ట్సు చెప్పలేను. టి. బి. లక్షణాలు కొన్ని కన్పిస్తున్నాయి—మీరు జాగ్రత్తగా వుంటారని ఈ విషయం రాశాను. ఒక వారం పది రోజులు వరసగా ఇంజక్షన్లు యిచ్చి చూస్తాను. టాబ్లెట్స్ యిస్తున్నాను. శ్రద్ధగా వాడించండి. టి. బి. రాకపోతే ఈ ట్రీట్‌మెంట్‌తో బాగైపోతుంది. మరేం భయం లేదు."

రాధ గుండెలు దడదడా కొట్టుకున్నాయి. ఏమీ పాలుపోలేదు. బాత్ రూమ్‌లో పెట్టుకున్న వేడినీళ్ళ మాట జ్ఞాపకం వచ్చి గబగబా బయటికెళ్ళింది.

"అమ్మా! డాక్టరుబాబేం రాశారు?"

"అబ్బే! ఏం లేదు. మాత్రలు శ్రద్ధగా వేసుకోమన్నారు. రోజూ ఆస్పత్రికి వెళ్ళి ఇంజక్షన్ చేయించుకు రావాలి."

ఆసాయంత్రం-విషయం సత్యన్నారాయణకి చెప్పింది రాధ.

"కొంచెం జాగ్రత్తగా వుండు. పై పనులు చెయ్యనియ్యిగానీ వంటింట్లోకి రానివ్వకు. ఎందుకైనా మంచిది" అని వూరుకున్నాడతను.

భర్త యింకేమీ అననందుకు చాలా ఆశ్చర్యపోయింది రాధ. ఇంట్లోంచి పంపించెయ్యమంటాడేమోనని చాలా భయపడింది. పాపమ్మనం [illegible] మనకు ఫే [illegible] గానీ పాపం ఎక్కడికి పోతుంది? ఆ దగ్గెప్పటో నిర్ధారణ అయ్యేవరకైనా సహించాలికదా?


తర్వాతకూడా రెండురోజులు కన్నమ్మని ఆస్పత్రికి పంపించింది రాధ. మూడో నాడు రాధ వుళ్ళోంచినుంచి టెలిగ్రాం వచ్చింది - రాధ నాయనమ్మకి సీరియస్‌గా వుందనీ - రాధని చూడాలని కలవరిస్తోందనీ. ఆవిడ ఓ ఏడాదినుంచీ పక్షవాతంతో తీసుకుంటోంది. ఎప్పటికప్పుడే చచ్చిపోతుందేమోనంత హంగామా చేసి - అందర్నీ హడలాకొ [illegible] బ్రతికి బయటపడుతోంది. అందుకే టెలిగ్రాం చూసి సత్యన్నారాయణ నవ్వుతూ "మీ నాయనమ్మ తానుగానీ మనల్ని చంపుతోంది. ఏం ఫర్వాలేదు లెద్దూ! ఆవిడే బతికొస్తుంది. బతకకపోతే మానేసిందని మళ్ళా కబురొస్తే వెళ్దుగాన్లె" అన్నాడు.

రాధకి కోపం వచ్చింది. అప్పటికే [illegible]డుపొచ్చేస్తోంది. నాయనమ్మంటే రాధకి చాలా యిష్టం. రాధ చిన్నప్పుడంతా నాయనమ్మదగ్గిరే పెరిగింది - నాయనమ్మ చేయుండిన చక్రాలలోలా

కులు దాచుకొని యిప్పటికీ పెట్టుకుంటూ వుంటుంది. భర్తగారి హాస్యానికి ఏడుపు ముఖం పెట్టి – "నేనంటే మానాయనమ్మ కెంతప్రాణమో తెలుసా? నన్నుచూడక పోతే అది నిజంగా చచ్చిపోతుంది. ఇప్పుడే త్రయిన్నుంటే దానికి వెళ్ళి పోతాను" అంది రైలెక్కబోతున్నట్టు.

"పిల్లల్నితీసికెళ్ళవా? నన్నుచంపుకు తి గారు."

సాయంత్రం పిల్లలు వచ్చేవరకూ ఆల్సివచ్చింది రాధ. ఈలోపల పెట్టె సర్దంగా క్షంచింది. ఇంటి వ్యవహారాలన్నీ కన్నమ్మకి చెప్పింది. సత్య నారాయణ పెళాటుల్లో తింటాడు,




కన్నమ్మ ఒక్కతీ కొంచెం అన్నం కూరో వండుకుంటుంది – తిండిఏర్పాట్లు చేసే సింది.

"నువ్వు ఆస్పత్రికి వెళ్ళటం మానకు సుమా!" అని హెచ్చరించింది కన్నమ్మని. ఇల్లంతా దానిమీద వదిలేసి బండెక్కింది.

సత్యన్నారాయణ – పెళ్ళాన్నీపిల్లల్నీ రైలెక్కించి – 'బెంగపడకుతూకూర్చోకు. ఏదీ మనచేతుల్లో లేదు. ఏంచేస్తాం ?... పిల్లలు జాగ్రత్త! ... మళ్ళీ ఎప్పుడొస్తావు?' – మాట్లాడుతూ నిలబడ్డాడు.

"నాయనమ్మకి బావుంటే వారం పది రోజుల్లో వచ్చేస్తా."

"అక్కడికెళ్తే అంతా మర్చిపోతావు. వచ్చే ఆదివారం వచ్చేశావంటే నేను స్టేషన్‌కి రావటానికి వీలుగా వుంటుంది. నీవు యింకా పొడిగించకు" అంటూ నవ్వాడు.

రాధ మూతి ముడుచుకుంది–

"ఇప్పుడు యింటికి వెళ్ళినా నిద్ర పట్టదు. సెకండ్‌షోకి వెళ్తా" అన్నాడు వాచీ చూసుకుంటూ.

"పాపం కన్నమ్మకూడా ఒక్కతీ చంటిపిల్లాడితో వుంటుంది. కొంచెం తొందరగా యింటికెళ్ళండి."

రైలు కదిలింది. రాధ మనస్సంతా చాలా భారంగా అయిపోయింది ప్లాట్‌ఫారమ్‌మీద నుంచున్న భర్తని కనిపించే వరకూ చూస్తోనే వుంది. వారం పది రోజులు అతన్ని వదిలి వుండటంకూడా కష్టమే.

* * *

రాధతోపాటు అక్కలూ – అన్నలూ – మేనత్త పిల్లలూ – రావలసినవాళ్ళంతా వచ్చారు, అట్టహాసంగా ముసలావిణ్ణి సాగనంపటానికి – అందర్నీ చూసి తేరుకుని బతికేసిందావిడ – నాలుగోసారి.

"హారినీ! ఇదో వేషంలా వుందే నీకూ ?"

"మళ్ళా మాకు సెలవు దొరకదు

ఈసారి నువ్వు నిజంగా చచ్చిపోయినా మేము రాము. మర్యాదగా అప్పుడో యిప్పుడే కానీ!" అన్నారు మనవలంతా వేడెక్కిస్తూ.

"ఏం చేయనర్రా? నారాయణుడు నన్ను తీసికెళ్ళటం లేదు." అందామె ధీమాగా – బోసి చిరునవ్వులు నవ్వుతూ.

"చిత్రగుప్తుడు నీ ఫైల్ పారేశాడో ఏవిటో? వెధవ ఆఫీసులు. ఈ మధ్య ఇలాగే ఏడుస్తున్నాయి" అన్నాడు ఆఫీసరు మనవడు. "కాదర్రా! అమ్మమ్మ చిత్రగుప్తుడి నోము నోచిందర్రా నాలుగుసార్లు. ఎంతైనా ఇప్పట్లో ఆర్డర్స్ వెయ్యడు. పదండి పోదాం."

"అబ్బ! నాయనమ్మని అలా అనకండర్రా! ఎంతమంచిది! చిన్నప్పుడు అమ్మ చూడకుండా మనకి మీగడంతా వేసేసేది. బెల్లం ముక్కలు పెట్టేది." రాధ.

"అవునవును నీకు లోలాకులు చేయించిందికదూ? అందుకు నువ్వు దానికి సపోర్టు పలుకుతావులే"

"నాయనమ్మా! నీ దగ్గర చాలా డబ్బుందిట మా కందరికీ పంచుతావా? లేదా? వంచనని చెప్పు చూపిస్తాను – తడాఖా!"

"రామ! రామ! చిల్లిగవ్వ లేదర్రా! చచ్చేముందు అబద్ధం ఆడనర్రా!"

"నాయనమ్మా! నిజంగా నీకు చచ్చిపోవాలని వుందికే? అది తేల్చు ముందు."

"వుందర్రా! రాయణుడు పిలవడు నేనేం చెయ్యను?"

"పోనీ ఒకపని చేస్తాం. నీ పేర్న మనమంతా నారాయణుడికి పూజలు చేసి హోరెత్తేలా చేసేస్తాం నువ్వు వచ్చేస్తానంటున్నావని అర్జీలు పెడతాం. ఏం? అలా చెయ్యమంటావా?"

"ఎందుకు లెండి నాయనా! అప్పుడే ఏం కంగారూ? నారాయణుడేం పనిలో ఉన్నాడో!" అంది నాయనమ్మ ప్రసన్నంగా.

అందరూ నాయనమ్మని ఆడిస్తూ నవ్వుల్లో గడిపేశారు వారం రోజులు. ఒక్కొక్కళ్ళూ తిరుగు ప్రయాణాలు ప్రారంభించారు.

ఇల్లూ వాకిలీ అద్దంలా వుంది. నాలుగు రోజులెక్కడికైనా వెళ్ళి ఇంటికొస్తే – ఇల్లంతా మట్టి కొట్టుకుని ఉండేది – ఎక్కడి సామానక్కడ పరిశుభ్రంగా ఉంది.

"నీ ఒంట్లో ఎలా వుంది కన్నమ్మా?"

రాధ నొక్కి దాన్ని ఇంకా రెండు రోజులుండమంది నాయనమ్మ.

అనుకున్న ఆదివారం రాధ బయల్దేర లేదు.

సత్యన్నారాయణ స్టేషన్ కొచ్చి విసుగ్గా తిరిగెళ్ళి పోయాడు.

* * *

—తర్వాత మూడురోజులకి మిట్టమధ్యాహ్నం దిగింది రాధ పిల్లల్తో. కన్నమ్మ గబగబా వచ్చి తలుపు తీసింది–

"అమ్మా! మంచి నీళ్ళు కావాలా?" అంది. వద్దంటూ లోపలికి నడిచింది రాధ.

"బాగుందమ్మా! కొంచెం దగ్గు తగ్గింది."

"వెంకడెలా ఉన్నాడు?"

"బాగున్నాడమ్మా!"

"బాబు ఎప్పుడెళ్ళారు బయటికి?"

"పొద్దుటే ఎళ్ళి పోయారమ్మా! రేత్రికిగానీ రారనుకుంటా. మీరు ఆదివారం రాలేదని బాబు చాలా ఇసుక్కున్నారు." రాధ నవ్వుతూ "ఏం? ఏమన్నారేంటి?" అంది.

"అన్నట్టు... మామ్మగారికెలా గుందమ్మా?"

"బాగుంది. సుఖంగానే ఉంది."—

పిల్లకి స్నానాలు చేయించి బట్టలు మార్చింది కన్నమ్మ. వాళ్ళు హుషారుగా ఆడుకోటానికి పోయారు.

రాధ వంటలో మునిగింది.

సత్యన్నారాయణ వచ్చేసరికి–పనంతా తెముల్చుకుని – స్నానం చేసి పువ్వులా సింగారించుకుని కనిపించాలని రాధ ఆతృత.

కన్నమ్మకి పైపనులు పురమాయిస్తూ తను వంట ముగించింది. స్నానం చేసి తెల్లచీర కట్టుకుంది. జడ అల్లుకొని బొట్టు పెట్టుకుంది. పిల్లలొస్తే – గబగబా అన్నాలు పెట్టింది–అప్పటికే ఎనిమిదిదాటింది.

"కన్నమ్మా! పిల్లలకి పక్క లెయ్యి. తొందరగా పడుకుంటారు. పగలంతా రైల్లో ఉడికి నానా హైరానా పడ్డారు. వెధవ ప్రయాణం. వారం రోజులకి గానీ ప్రాణాలు చేరుకోవు."

పిల్లల్ని మంచాలెక్కించి తొందరగా పడుకో బెట్టింది.

"కన్నమ్మా! మరువం బాగా ఎదిగి పోయినట్టుంది, కొంచెం తెంపి తీసుకురా! మాల కడతాను."

"దీపాలు పెట్టాక కొయ్యకూడదమ్మా!"

"ఫర్వాలేదు లెద్దూ! ఇందాకే చెప్దామని మర్చిపోయాను" కన్నమ్మ ఒక ప్లేటునిండా మరువం రెమ్మలు తెంచి తెచ్చింది. రాధ తీరిగ్గా మాల కట్టటానికి కూర్చుంది.

—"చెప్పు కన్నమ్మా! కబుర్లేవిటి"

కన్నమ్మ తల దించుకుని కూర్చుంది. మాట్లాడ లేదు.

"మనింటికెవరైనా వచ్చారా నేను లేనప్పుడు?"

"లేదమ్మా! బాబు యింట్లోనే ఉండేవోరు .. కారు, ఇంకెవ రొస్తారు?"

"ఇప్పుడు నీ ఒంట్లో తేలిగ్గా ఉందా? ఎక్కడా దగ్గు తోన్నట్టులేదు!"

"... ... ..."

"అదేవిటి కన్నమ్మా! మాట్లాడవేం? ... ఇలా చూడు! ... అరె! అలా వున్నావేమిటి? డాక్టరుగారేమన్నా చెప్పారా?"

కన్నమ్మ తల అడ్డంగా వూపింది మాటలురాక. కళ్ళరట నీళ్ళు అటూ ఇటూ పడ్డాయి.

రాధ తెల్లబోయింది - "ఏమిటి కన్నమ్మా!... చిన్నపిల్లలా ... చెప్పకుండా ఏడుస్తావేం?" ఒజ్జగిస్తూనే మందలింపుగా అడిగింది.

అప్పటికి కన్నమ్మ కాస్సేపు మాట్లాడలేదు - గబ గబా కళ్ళు తుడుచుకొని అంది - "బాబుకి నా మీద చాలా కోపంగా వుందమ్మా!"

"బాబుకా? నీమీద కోపం ఏమిటి? ఎందుకూ? ఏదన్నా పని చెప్తే చెయ్యనన్నావా?... ఛ! నువ్వలా ఎందుకంటావు?"

"అమ్మా! అంతా నా ఖర్మ. అంతే అనుకోవాలి మరి" కన్నమ్మ గొంతు పూడుకొచ్చింది - కన్నమ్మ మొహం కూడా ఎప్పట్లా కళగా లేదు.

రాధ గుండెలు దడ దడ లాడాయి. మనస్సేదో శంకించటం ప్రారంభించింది కంపించే కంఠంతో కొంచెం అధికారంగా అడిగింది "ఎందుకా ఏడుపు? చెప్పేదేదో చెప్పకపోతే ... నాకెలా తెలుస్తుంది? అసలేమైంది? ఆయన నిన్నేమన్నారు?"

కన్నమ్మ బావురుమంది - "అమ్మా! మీ పాదాల సాక్షి. నామాట నమ్మండి. నేను చెడ్డముండని కాను - మీకు ద్రోహం చేస్తానా అమ్మా? నేనొప్పుకోలేదు." అదిరిపడింది రాధ. శరీరమంతా కంపన పుట్టింది. వేళ్ళు వశం తప్పిపోయాయి. మరువం మాల ఒళ్ళో పడేసుకుంది. వెర్రి చూపులు చూసింది - నోరు పెగుల్చుకుంటూ అడిగింది "ఏమిటి? ఒప్పుకోక పోవటం ఏమిటి?... అసలేమైందో చెప్పవేం?... అంతా చెప్పు... నేను వినాలి."

"మళ్ళా బాబు నడగకండమ్మా!"

"ఏం? అడిగితే నీకేం?" కోపంగా అంది రాధ.

"మీ పాదా లట్టుకుంటానమ్మా! నన్ని కూటికి దూరం చెయ్యకండి. అసలేబాబుకి నామీద పుట్టెడు కోపంగా వుంది... ససేమిరా మీతో చెప్పొద్దని నన్ను బెదిరించారు."

రాధకి పట్టరానికోపం వచ్చేసింది- "అసలేమైందంటే చెప్పవేం?... ఏమిటా నిర్లక్ష్యం నీకు?" అరచినంత కసురు కసిరింది.

కన్నమ్మ బిత్తరపోయింది "ఆదివారం రాత్రమ్మా... బాబు... మీకోసం


సౌందర్యాధిక్యతకు ఉత్తమ సాధనము!



మనోహరమైన రంగులలో
భారతీయ కళానైపుణ్యతకు పేరొందిన
బెనారస్
పట్టు చీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు బీసెంటురోడ్డు
మరియు
M/S శిష్ట్లా లక్ష్మీపతి శాస్త్రి కాంగ్రెసుఆఫీసురోడ్డు
సిల్కు శారీస్ మర్చంట్సు, గవర్నరుపేట, విజయవాడ-2.

బండి తెల్లవార్చారు ... కోపంగా వొచ్చారు..."

రాధ మనః ప్రపంచం గిర్రున తిరుగుతోంది–

"ఆదివారం రాత్రి...సత్యన్నారాయణ ...రాధ కోసం—స్టేషన్ కెళ్ళాడు. సాధారణంగా రాధ ఆ బండికే వస్తుంది. బండి వెళ్ళేదాకా చూశాడు – నిరాశపడి వెనక్కి తిరిగాడు. కాస్సేపు బజార్లో గడిపాడు – హొటల్లో భోంచేశాడు – పది గంటల వేళ ఇంటి ముఖం పట్టాడు.

కన్నమ్మ మెలుకువగానే వుంది. తలుపు తీసింది.

"అమ్మగారు రాలేదా బాబూ?"

"రాలేదు" విసురుగా గదిలో కెళ్ళిపోయాడు.

కన్నమ్మ గది గుమ్మం దగ్గిరికెళ్ళి అడిగింది. "పాలు తెమ్మంటారా బాబూ? తోడెట్టెయ్య మంటారా?"

"నాకక్కర్లేదు. ఏదో ఒకటి చెయ్యి."

కన్నమ్మ వంటింట్లోకొచ్చి వున్న కాసిన్ని పాలూ తోడెట్టింది. తలుపులన్నీ వేసి – లైట్లు తీసేసి – వరండాలో కొచ్చి తన పక్క దగ్గిర చతికిల బడింది. వెంకడు నిద్రపోతున్నాడు. వాణ్ణి బాగా పక్కలోకి జరుపుకుంది–నడుంవాల్చిందో లేదో కునుకు పట్టేసింది. గంటా గంటన్నర పైగా నిద్రపోయినట్టే గుర్తు దానికి –

తలుక్కున మొహం మీద లైటు పడింది. తట్టిలేచినట్టు మెలుకువొచ్చింది. కంగారుగా పైట సర్దుకుంది–గుమ్మంలో నించున్న మనిషిని చూసి నిద్ర కళ్ళతో పోల్చుకోలేక – "ఎ..ఎ..ఎ..." అంటూ వెర్రికేక లేసింది.

"నేనే నేలే... నేనే...మంచి నీళ్ళు కావాలని .." నించునే వున్నాడు సత్యన్నారాయణ. బనీనూ– లుంగీ వున్నాయిఒంటిమీద-చటుక్కున లేచింది కన్నమ్మ – "మర్చిపోయాను బాబూ! వంటింట్లోనే వుంది కూజా."

"తీసుకురా," వెళ్ళిపోయాడు గదిలోకి.

కన్నమ్మ పిల్లాడిమీద గుడ్డ కప్పి – వంటింట్లోకెళ్ళి గ్లాసూ, కూజా తీసుకుని రాధా, సత్యన్నారాయణా పడుకునే గదిలోకెళ్ళింది. గదిలో లైటు వేసివుంది. ఎప్పుడూమూయని కిటికీతలుపులు మూసివున్నాయి. మంచానికి వున్న దోమతెర ఎదరగా ఎత్తిపెట్టివుంది. ఇవన్నీ మొదట నిద్ర కళ్ళతో గమనించలేదు కన్నమ్మ. సత్యన్నారాయణ మంచంమీద కూర్చుని వుండటం చూసింది. దగ్గిరికెళ్ళి కూజా, గ్లాసూ బల్లమీద పెట్టింది – "మంచి నీళ్ళిమ్మంటారా బాబూ?"

"నే తాగుతాలే." గ్లాసులోకి నీళ్ళు వొంపుకొని ఒక్క గుటికెడు తాగి గ్లాసు, కూజా పక్కనపెట్టేశాడు. "అదుగో! అ డ్రాయరు తీసి అమృతాంజనం సీసా వుంటుంది చూడు."

ఆ డ్రాయరు ఒక్క అడుగు వేస్తే అతనికి అందుతుంది.

—"ఈ సొరుగులోనా బాబూ?"– కన్నమ్మ సొరుగులోంచి అమృతాంజనం సీసా తీసి మంచందగ్గిరికి వచ్చి సత్యన్నారాయణకి అందించబోయింది.

అదేం పట్టించుకోనట్టు సత్యన్నారాయణ కూర్చున్నవాడల్లా పడుకున్నాడు– "కొంచెం ఇలా రా! ఇక్కడ రాయి... తల బద్దలవుతోంది."

కన్నమ్మకి అయోమయం అయిపోయింది. దడపట్టింది. "మీరే ... రాసుకోండిబాబూ! అవతల పిల్లోడొక్కడూ వున్నాడు."

"వాణ్ణికూడా తీసుకొచ్చి ... ఆ మంచంమీద పడుకోబెట్టు. అవతల ఎందుకూ? చలిగాలి. నేను తీసుకురానా?"

కన్నమ్మ నిద్రమత్తు పూర్తిగా విడిపోయింది. కాళ్ళూ చేతులూ వణకటం మొదలెట్టాయి – అమృతాంజనం సీసా బల్ల చివర పెట్టేసి – వద్దుబాబూ! మీరే రాసుకోండి. నేను పిల్లోడి దగ్గిర పడుకుంటా" అంది చటుక్కున వెనక్కి తిరుగుతూ.

"ఏయ్! ఏమిటా నిర్లక్ష్యం నీకు? ... నించో ముందు. నా యింట్లో వున్న దానివి నేను చెప్పినట్టు చెయ్యవా?"

కన్నమ్మకి భోరున దుఃఖం వచ్చేసింది – "అదేంమాటబాబూ? ఎందుకు చెయ్యను?...రెక్కల చాకిరీ చెయ్యమంటే చెయ్యనా? ... మీ రెంతో మంచోళ్ళని... అమ్మగారు చెప్తే...ధయిర్యంగా వున్నాను బాబూ!"

"ఏం? ఇప్పుడుమాత్రంఏమైంది?... మాయింట్లో వుంటే నీకేం లోటు?... అమ్మగారొక్కతే ... నా యిష్టం లేకుండా...నిన్ను ఆదరించి వుంచుకుందనుకుంటున్నావా? ... మళ్ళా ... యిల్లిల్లూ తిరగాలనివుందా? ఇందులో నాకూ తప్పులేదు ... నీకూ తప్పు లేదు. ఎందుకలా భయపడిపోతావ్?...ఎవ్వరికి తెలీదు. అమ్మగారికి నేను చెప్పను."

కన్నమ్మ గజగజా వణికిపోయింది– "తెలుస్తుందని కాదు బాబూ! తెలవకపోయినా వొద్దు ... మీరంటే అమ్మగారికెంతో ప్రేమ. మిమ్మల్నొక దేవుళ్ళాగా – రాముళ్ళాగా – చూసుకుంటుందా తల్లి. ఆరిమొహం చూడండి బాబూ! మీరిద్దరూ సీతారాముల్లాంటివారు బాబూ! – నాలాంటి ముండతో మీకేంటి? ... మీ అడిపాదం ముట్టుకోటానికైనా పనికిరాను బాబూ!"

నిందించటం కాదు గాని – కన్నమ్మ చూడ చక్కనిది కాదు. పొట్టిగా పిట్టంత మనిషి. నల్లటి నలుపు. మొహం నిండా స్ఫోటకం గుంటలు. జిడ్డుకారుతోన్న వెంట్రుకలు, ... అక్కడక్కడా నెరిసి ...నిమ్మకాయంతముడి. చేతులకి నాలుగేసి పాత రబ్బరుగాజులు, కట్టినచీర మాసి తెల్లంచుకూడా నల్ల చీరతో కలిసిపోయింది. ఒళ్ళంతా చెమట వాసన పిల్లాడి కక్కులకంపు. రాధ అజమాయిషీ లేక కన్నమ్మ మరీ పిచ్చిగా తయ్యారైంది.

కన్నమ్మని కావలించుకోవాలని ఆరాటం ఎక్కువైంది సత్యన్నారాయణకి. లేచి నుంచున్నాడు. తటపటాయిస్తూనే ముందుకడుగేసి కన్నమ్మ చెయ్యి పట్టుకున్నాడు – "అదంతా నాకు తెలుసులే. మీ అమ్మగారికేం తోటొచ్చిందిప్పుడు? ఇలా రా కన్నమ్మా! ముందిలా మంచంమీదకూర్చో" అంటూ బలవంతంగా మంచందగ్గిరికి లాగాడు.

దీపావళి శుభాకాంక్షలు




'బాబూ ... బాబూ ! వదలండి ... మీ అప్పచెల్లెల్లాంటిదాన్ని. నన్ను స్నేయం చెయ్యకండి ... అమ్మగారికి మొకం చూపించలేను. పురుగులు పడిపోతాను బాబూ ! మీ పాదాలు పట్టుకుంటాను. మా కాళ్ళకి దణ్ణం పెడతాను' వలవలా ఏడుస్తూ కాళ్ళట్టుకోబోయింది.

'ఛీ ! ఏవిటాఏడుపు ?... నామాటిను. అమ్మగారికి తెలియదు ... నా మాట నమ్ము ... ఇలా చూడు ! నీ కొడుకుని పెంచి పెద్దోణ్ణి చేసుకోవాలని లేదా ? వాడికి చదువుసంధ్య లక్కర్లేదా ? ...

మా యింట్లో పుట్టే కేంలోటు ? ఏ కెప్పుడు కావలసినా నన్ను డబ్బు అడుగు ఇప్పుడిమ్మంటావా ? ... చెప్పు అడిగి తీసుకోవాలి గానీ ... ఇంత మొండి పట్టు పడతావేం ?...

సత్యన్నారాయణ బట్టల స్టాండు దగ్గిరికి వెళ్ళి పేంటుజేబు లోంచి పర్సుతీసి-పది రూపాయల నోటు తెచ్చి – కన్నమ్మ చేతిలో పెడతూ—'ఉంచుకో ... ఎందుకైనా ఉంటుంది. ఉంచుకో ... తర్వాత మళ్ళా యిస్తాలే. తీసుకో కన్నమ్మా !'

ఓక్క చచ్చి నించున్న కన్నమ్మ గోటుని పురుగుని విదిలించినట్టు విదిలించేసింది 'మీకు డబ్బుంటే ఉండనివ్వండి బాబూ ! నన్ను బలవంతం చెయ్యటానికి మీ కేవీ అక్కులేదు. నాకు మీ రిచ్చే రూపాయలూ వొద్దు. నా కొడుక్కు లాంటి చదువు సందెలూ వొద్దు బతకలేకపోతే ఆడిని నూతిలో యేసి-నేనూ గూటిలో ఉరికేస్తా. నేను చెడ్డముండని కాను బాబూ ! ఇప్పుడే నాదార్ని నేను పోతా ...' ధైర్యంగా సత్యన్నారాయణ చెయ్యి విదిలించేసి గుమ్మందాటి వెళ్ళిపోయింది – కొడుకుని ఎత్తి ఒళ్ళో పెట్టుకుని — 'నాయనా ! ఎంకన్నా ! మన కష్టాలు తీరవురా తండ్రీ !' అంటూ గుండెలు కరిగేలా ఏడుస్తూ కూర్చుంది.

తెయ్యబారిపోయిన సత్యన్నారాయణ పెరటి గుమ్మంలో కొచ్చాడు—'ఇదిగో మాట ... అయిందేదో అయిందిలే. నాదే తప్పు నువ్విలాంటి దానివని నాకు తెలీదు ... మర్చిపో. అమ్మగారికి మాత్రం చెప్పకు. చాలా గొడవ వస్తుంది మా యిద్దరికీ నా మాట జ్ఞాపకం ఉంచుకో. అమ్మగారికి ఒక్కమాటకూడా చెప్పకు' రెట్టించి మరీ చెప్పి వెళ్ళిపోయాడు.

కన్నమ్మకి కంటిమీద కునుకు రాలేదు.

వరండాలో లైటు వుంచుకుని తెల్లవారులూ రాయిలా కూర్చుంది.

★ ★ ★

'అమ్మా ! బాబుకీ మీకూ జగడం పెట్టాలని కాదు నేను చెప్పింది. ఇలాంటి కబురు దాసినందుకే గంగమ్మ నాకు బాగా బుద్ధిచెప్పింది. ఈ కబురు నా కడుపులోనే దాస్తానమకోండి. రేపట్నుంచి బబు మళ్ళా ఏదైనా అంటే అది మీ కంట పడితే—అప్పుడేవనుకుని ఏం లాభం ? ఎంత చెప్పినా నన్ను నమ్ముతారా ? నా పూచీ తీరిపోయింది. మీ పెనిమిటిని మీరే అదుపులో పెట్టుకోండి. ఒక కన్నేసి చూసుకోండి—నేనంటే బాబుకి చాలా కోపంగా ఉంది. నన్ను నీళ్ళ ముంచినా పాల ముంచినా మీరే. మీరే దిక్కు నాకు' కన్నమ్మ కంఠం తేలిగ్గా విడింది. మొహం తేటపడింది. గుడ్లప్పజెప్పి చూస్తూ కూర్చుంది.

రాధకి బాహ్యస్మృతి పోయింది ఆదిలోనే. కలలోలావింది. భయంకరమైన పీడకల చూసినట్టు చూసింది అప్రయత్నంగా లేచి నించుంది. మరువం మాలా రెమ్మలా తుళ్ళి దూరంగా పడ్డాయి. తొక్కుకుంటూ నడిచింది— తూలుతూ అడుగులేసింది. తల గిర్రున తిరుగుతోంది. కళ్ళు చీకట్లు కమ్ముకొచ్చాయి. కాలికి తగిలిన పక్కమీద పిల్లలమధ్య పడిపోయింది.

అలాంటి అచేతన స్థితిలో ఎంతసేపు ఉందో రాధకి తెలియదు.

పదకొండు దాటింది. సత్యన్నారాయణ తలుపుకొడితే కన్నమ్మ వెళ్ళి తీసింది—తల దించుకు వెళ్ళిపోతోన్న సత్యన్నారాయణ వెనకాల అంది— 'అమ్మగారొచ్చేశారు బాబూ !'

అదిరి పడ్డట్టు ఆగి వెనక్కి తిరిగిచూసి ముందు కడుగేశాడు—గుమ్మంలో నిల

బడ్డాడు. గది చీకటిగా ఉంది. రాధ పరుపుమీద లేదు పిల్లలమధ్య పడుకొని నిద్రపోతోంది.

సత్యన్నారాయణ తటపటాయించాడు — బట్టలు విప్పి టవలు కట్టుకుని బాత్‌రూమ్‌లో కెళ్ళి స్నానం చేసి వచ్చాడు. లుంగీ కట్టుకుని టవల్ ఆరవేశాడు—రాధకి మెలుకువొచ్చిన జాడ లేదు. ఈ కన్నమ్మ ముండ చెప్పెయ్యలేదుకదా? ఏడిసింది. దానికంత ధైర్యమెక్కడిది? — తను వద్దన్న తర్వాత కూడా చెప్పిందంటే దానిగతేమౌతుందో తెలీదూ?

నెమ్మదిగా వెళ్ళి రాధ పక్కన కూర్చున్నాడు జుట్టుమీద చెయ్యివేసి నిమిరాడు—త్రుళ్ళిపడింది రాధ. చీకట్లో దెయ్యాన్ని చూసినంత జడుసుకుంది చటుక్కున లేచి కూర్చుంది. రాధ మొహం ఎలా వున్నదీ సత్యన్నారాయణకి అంతుచిక్కలేదు.

"ఏ బండి కొచ్చావ్‌నువ్వు?"

"మధ్యాహ్నం..."

"మీ నాయనమ్మ కెలా ఉంది?"

"బాగా...లేదు."

"పోనీ ... ఇంకో నాలుగురోజులుండలేక పోయావా?"

"......"

"ఏం రాధా? అలాగున్నావ్? ఒంట్లో బాగాలేదా?"

"తల నొప్పిగా ఉంది."

"మరి చెప్పవేం? అమృతాంజనం రాయనా?"

"ఊహూ! నాకా వాసన బావుండదు. మీరు...అన్నం... పెట్టనా?"

"అక్కర్లేదు ... నువ్వొచ్చావని నాకు తెలీదుగా?.. హొటల్లో తినేశాను."

రాధ లేచి వరండాలో కొచ్చింది. కన్నమ్మ కడుపులో కాళ్ళు పెట్టుకుని వుంది—"కన్నమ్మా!"

కునుకుతీస్తోన్న కన్నమ్మ ఉలిక్కిపడి లేచింది—"ఏంటమ్మా?"

"అన్నం తినకుండా పడుకున్నావేం? నాకు నిద్ర పట్టేసింది. నువ్వు పెట్టుకు తినెయ్యకపోయావా? లేచిరా! గిన్ని తెచ్చుకో. అర్ధరాత్రయుంది."

"ఇప్పుడేం తిండిలేమ్మా? తెల్లారిపోతదిగా?" అంటూనే కన్నమ్మ గిన్ని తెచ్చి గుమ్మంలో పెడుతూ — "మీ రొడ్డించుకోరా అమ్మా?" అంది.

"తల నొప్పిగా ఉంది. ఏదీకాని వేళ అన్నంతింటే నాకసలే అరగదు. కొంచెం మజ్జిగ తాగుతా."

"బాబుగారో?"

"తినేసే వచ్చారు."

కన్నమ్మ గిన్నెలో అన్నం కూరలూ పెట్టేసి — గ్లాసులో మజ్జిగపోసి చెయ్యి కడుక్కుని గదిలో కెళ్ళిపోయింది.

సత్యన్నారాయణపరుపుమీదపడుకుని న్నాడు. రాధ మళ్ళా పిల్లలమధ్య పడుకుంది

"రాధా! అక్కడ పడుకున్నావేం? ఇలారా!"

"చంటివాడికి బాగాలేదు. వులికులిక్కిపడుతున్నాడు. జడుసుకుంటాడేమో!" రాధ లేచి వెళ్ళలేదు.

"ఏం? వాడికేం బాగాలేదూ?"

"కొంచెం ఒళ్ళు వెచ్చగా ఉంది."

ఊరుకున్నాడు సత్యన్నారాయణ. రాధ తనదగ్గిరికి రాకపోవటానికి కారణం చంటివాడు మాత్రం కాదు. కన్నమ్మ చెప్పెయ్యలేదుకదా? చెప్పేస్తే ఇంత కామ్‌గా ఊరుకుంటుందా రాధ? నిలదీసి అడగదూ? వాళ్ళ నాయనమ్మ మంగలోంచి తేరుకోలేదేమో! ఆవిడ ఆస్త్మా హార్ట్ మంటే ఈ జబ్బేలా ఓదార్చాలో మరి.

సత్యన్నారాయణ ఉత్సాహం తగ్గిపోయింది. రాధజోలికి వెళ్ళలేదు. బలవంతంగా నిద్ర పట్టించుకోవాలని ప్రయత్నించాడు.

రాధకిమాత్రం తెల్లవార్లూ నిద్ర పట్టలేదు. దిగ్భ్రమతో మనసు బండబారిపోయింది. కళ్ళు చెమర్చనైనా చెమర్చలేదు.

—మర్నాడంతా రాధ అలాగేఉంది. కన్నమ్మని ఆస్పత్రికి పంపించింది. సత్యన్నారాయణతో మామూలుగానే మాట్లాడింది. లోపించిందల్లా మొహం మీద ఎప్పుడూ తారట్లాడే చిరునవ్వు.

రాత్రి భోజనాలయ్యాయి.

రాధ పుస్తకం పట్టుకుని కూర్చుంది పిల్లల దగ్గిర.

సత్యన్నారాయణ వచ్చి రాధ పక్కన కూర్చున్నాడు.

ఏదో పలకరించాడు.

ఏదో జవాబు చెప్పింది.

"కన్నమ్మ గురించి డాక్టరుగారేం చెప్పారు?" అన్నాడు.

"ఇంజక్షన్లిస్తున్నారు. ఇప్పుడు దగ్గు బాగా తగ్గింది."

"తగ్గినట్టే తగ్గి — నమ్మకూడదు. ఏమో! టి. బి. అంటే మాటలా? వెరీ డేంజరస్ డిసీజ్ — పిల్లలున్న యిల్లు."

"మీరనేదేమిటి?" తలఎత్తి చూసింది రాధ.

"మనం అంత రిస్కెందుకు తీసుకోవాలి? పనిమనిషేగా నీకు కావలసింది? పదిరూపాయలు పడేస్తే ఎవరైనా దొరుకుతారు—మన ఆరోగ్యాలు ముందు చూసుకోవాలిగాని.."

"ఇప్పుడు మన ఆరోగ్యానికేం వచ్చింది? టి.బి. కాదపోతే తగ్గిపోతుందని డాక్టరుగారే చెప్పారుకదా?"

"చెప్తేమాత్రం? దానికి టి.బి. కాదని ఖచ్చితంగా తేల్చుకోవాలంటే ఇప్పుడు ఎక్సరేయో అరవయ్యో తగలేసి టెస్టులు చేయించాలి. ఇదంతా మనకెందుకొచ్చిన తద్దినం?"

"......"

"అయినా ఎల్లకాలం ఒక మనిషిని మేపటం ఎంత కష్టం? దానికి రెండు పూటలా భోజనాలూ — టిఫిన్లూ — కాఫీలూ ఆ కుర్ర వెధవకి—రోజుకి అర్ధశేరు పాలూ— అంతా లెక్కచూస్తే ఎంతవుతుందని నీ వుద్దేశం?"

రాధ అసహ్యాన్ని అదిమి పట్టాలని విశ్వ ప్రయత్నం చేసింది—తొణక్కుండా బెణక్కుండా కూర్చుంది — "మొట్టమొదట మిమ్మల్ని అడిగే కన్నమ్మని పనిలో పెట్టాను. అప్పుడు మీరు అన్ని ఖర్చులకీ ఒప్పుకున్నారు. కష్టపడి చేస్తోంది మోతింటోందన్నారు. చంటిబిడ్డకు

పోలు యివ్వటంకన్నా పుణ్యంలేదన్నారు. మరి. ఇప్పుడీ లెక్కలన్నీ ఏమిటి ?... ఎందుకు ?"

"ఎందుకేమిటి ? ఎల్ల కా లం... ఒక్కలా జరుగుతుందా ? ... పోషించి తీరాలని మనకేం రూలా ? కష్ట పడి బతికేదానికి ఈ ఇల్లేమిటి ?... ఆ యిల్లేమిటి ?... ఎక్కడైనా ... నింపుకొంటుంది. మన ఇంట్లో ఎందు కుంచుకోవాలి "?

"ఎందుకుంచుకో కూడదు ? చె ప్తే ఈ క్షణంలో వెళ్ళి పొమ్మని చెప్తాను— కన్నమ్మ గురించి మీ అభిప్రాయం ఎందుకిలా మారిపోయింది ?"

... పిల్లల ఆరోగ్యం నాకు ముఖ్యం. ... బి. ఉన్నదాన్ని నెత్తినెక్కించుకునే ...శాల హృదయం లేదు నాకు. సత్య ...రాయణ లేచి నుంచున్నాడు.

విశాలత్వం... ఎందుకు ? అసలు నీకు హృదయం ఎక్కడిది ? గుండెల్లో కొట్లాడిందా మాట - నిశ్శబ్దంగా నిట్టూర్చింది రాధ.

సత్యన్నారాయణ మాట్లాడిన ప్రతి మాటకీ ఎదురుప్రశ్న వేసి నోరు మూయించటానికి కావలసినంత శక్తి వుంది రాధకి. అయినా అంత నీచమైన తర్కానికి దిగడం ఆమె కిష్టలేదు.

ఇద్దరూ ఎడమొహం పెడమొహంగా కూర్చున్నారు కాస్సేపు. సత్యన్నారాయణ లేచి మంచం మీదకి వెళ్ళాడు. రాధ లైటార్పి పిల్లల దగ్గరే పడుకుంది.

తెల్లారింది.

వెంకడు గుక్కపట్టి ఏడుస్తోంటే రాధకి మెలుకువొచ్చింది. లేచి బయటికి వచ్చి "ఎందుకలా ఏడుస్తున్నాడు ? రాత్రికూడా అస్పుడప్పుడూ ఏడవటం వినపడిందే" అని పరామర్శించింది.

"నిన్న సందేలనుంచీ అడికి ఒకటే ఇరోసినాలమ్మా ! పెద్దబ్బాయిగారు బిస్కట్లు ముక్కెట్టారు. పోసితింటున్నాడు కదా అనుకున్నాను. అజీర్తి చేసిందేమోనమ్మా ! తెల్లార్లూ ఏకేడుపే. కంటి మీద కునుకులేదు. కడుపులో నొప్పో ఏంటో ?" బిక్క మొహం వేసుకుని చెప్పింది కన్నమ్మ.

"ఆ గిన్నెలేవో తర్వాతకడగొచ్చులే. ముందు కాస్సేపు వాణ్ణెత్తుకో. నెమ్మదిగా నిద్ర వుచ్చు. అనక డాక్టరుగారి దగ్గరకు తీసికెళ్ళు. ఫర్వాలేదు. అవే తగ్గిపోతాయి. చంటిపిల్లలన్నాక ఏమీ రాకుండా ఉంటుందా ? అంటూ రాధ మొహం కడుక్కోటానికి వెళ్ళింది.

కన్నమ్మ లేచివచ్చి కొడుకుని ఒళ్ళో పెట్టు క్కూర్చుంది. కావలసిన గిన్నెలేవో రాధే కడుక్కుని టిఫినూ - కాఫీలు తయారుచేసింది.

సత్యన్నారాయణ లేచి మొహం కడుక్కోటానికి బాత్ రూమ్‌లో కెళ్ళి వెనక్కి వచ్చాడు చిరాకుపడిపోతూ—

"రాధా ! ఏవిటీ గుడ్డలు గదిలో ? స్నానం చేసేదెలాగ ?" కాస్త నీట్‌గా వుంచాలన్న ధ్యాస వుండదేం నీకు ?"


మీ సుఖమయ జీవితానికి శుభాకాంక్షలు

దీపాల తోరణాలు ఇంటింటా వెలుగుతాయి. కాని కొందరిళ్లలో దీపాలు మరింత కాంతివంతంగా వుంటాయి. ఈ వింత కాంతికి కారణం పిల్లలూ, పెద్దలూ ఆనందంగా వుండటమే. కొద్దిమంది పిల్లలుంటే వారి లాలనపాలన బాగా జరుగుతుంది. ఇంట్లో సుఖశాంతులు ... వుంటాయి

మీ కుటుంబాన్ని పరిమితం చేసుకోండి. మీ ప్రాంతంలోవున్న కుటుంబ నియంత్రణ కేంద్రంతో ఉచిత సలహాలు, సహాయము పొందండి మరువకండి: ఎర్ర త్రికోణము కుటుంబ నియంత్రణ కేంద్రానికి గుర్తు

పరిమిత కుటుంబం సుఖానికి మూలం. ఇద్దరు పిల్లలు చాలు.




"ఏం గుడ్డలూ?... ఎక్కడా?" తెల్లబోయింది రాధ.

"పిల్లోడి గుడ్డలమ్మా!... అనక వుతుకుదామని ఒకమూల పడేశా."

పిల్లాణ్ణి కింద పడుకోబెట్టి బాత్ రూమ్ లోకి పరిగెత్తింది కన్నమ్మ-గది అంతా శుభ్రంగా కడిగి బయటకొచ్చింది.

సత్యన్నారాయణ మొహం కడుక్కుని స్నానం చేశాడు. రాధ ఉప్మా ప్లేటు గదిలోకి తీసికెళ్ళింది—

"రాత్రంతా... ఏడుస్తోనే వున్నాడా కుర్ర వెధవ. అసలు నిద్రపడితేనా?" అన్నాడు స్వగతం లాగ.

ఒద్దనుకుంటూనే జవాబు చెప్పింది రాధ— "వాడికి కొంచెం బాగాలేదు."

"చంటి పిల్లలన్న తర్వాత ఏదో ఒకటి వస్తూనే ఉంటుంది. ఎన్నాళ్ళీ గోల ఇంట్లో?"

"... ... ..."

"మళ్ళా చెప్తున్నాను. కన్నమ్మ వుండటం నాకిష్టం లేదు. ఎక్కడైనా ఇల్లు చూసుకోమని చెప్పు - రేపట్నుంచి మళ్ళా అప్పలమ్మని పనిలోకి రమ్మని చెప్తాను సాయంత్రం."

రాధ మౌనంగాయివతలకొచ్చేసింది.

రాధ మొహం కేసి... వుల్లూ వుల్లూ చూసింది కన్నమ్మ. రాధ చటుక్కున మొహం తప్పించి వంటింట్లో కెళ్ళిపోయింది. పదిగంటలు దాటిం తర్వాత పిల్లాణ్ణి ఆస్పత్రికి పంపించింది—

కన్నమ్మ తన దగ్గుకి - పిల్లాడి విరోచనాలకి కూడా మందులు తెచ్చుకుంది.

"అమ్మా! పొద్దున్న బాబేంటో అంటున్నారే!" భయం భయంగా అడిగిందికన్నమ్మ. ఆ ముక్క అడగాలని దాని మనసు కొట్టుకు లాడుతోంది.

జవాబు చెప్పకుండా రాధ ఎదురు ప్రశ్న వేసింది—

"ఎవరింట్లో ఉంటే మాత్రం నీకెన్నాళ్ళు గడుస్తుందే కన్నమ్మా? పోనీ మీ అన్న దగ్గిరి కెళ్ళి పోతావా?"

దిగాలుగా చూసింది కన్నమ్మ "అడు రానివ్వడమ్మా!"

"నీ మొగుడెక్కడున్నాడో వాకబు చేస్తే తెలుస్తుందేమో!"

"అడికోసం... ఎక్కడని తిరగనమ్మా?"

"ఇంకెవ్వరూ లేరా?"

కన్నమ్మ కళ్ళు పూడుకొస్తున్నాయి— "మీకు తెలవందేంటుందమ్మా?... ఎవ్వరూలేరు. ఉన్నోళ్ళు నన్ను రానివ్వరు." రాధకి, తనే ఏడ్చేస్తానేమోనని భయం వేసింది. నిశ్శబ్దంగా ఊరుకుంది -

సాయంత్రం సత్యన్నారాయణ ఇంటికొచ్చాడు, కాఫీ తాగాడు, చీకటిపడేవరకూ ఆఖరికొడుకు నెత్తుకు తిరిగాడు.

రాధ పిల్లలకి అన్నాలు పెట్టింది.

"మీకు అన్నం వడ్డించనా?" అంది మొగుణ్ణి వుద్దేశించి.

"తింటాలే. కన్నమ్మకు చెప్పావా?"

"... ... ..."

"ఏం? మాట్లాడవేం? మాటడుగుతోంటే అంత నిర్లక్ష్యం..."

"కన్నమ్మా! కన్నమ్మా... కన్నమ్మంటే ఎందుకు మీకు ద్వేషం!" రెచ్చిపోయాడు సత్యన్నారాయణ - "కన్నమ్మంటే నీకెందుకు ప్రేమ? ఏమిటా లాలోచీ దానితో?.. ఆఫ్టరాల్ పనిమనిషి విషయంలో ఇంత పంతం ఎందుకు? నా కిష్టంలేదని చెప్పానే... పొమ్మని చెప్పరాదూ?"

రాధ మాట్లాడలేదు. కొయ్యబొమ్మలా నించుంది.

"అమ్మా" వరండాలో నించున్న కన్నమ్మ తెగించి పిల్చింది.

"అమ్మా ఒక్కసారిలా రండి." దాని మాటల్లో కంపన స్పష్టంగా తెలుస్తోంది.

రాధ గాలిలో అడుగులేసినట్టు నడుస్తూ బయటి కెళ్ళింది- కన్నమ్మ చంకలో పిల్లాణ్ణెత్తుకుంది. కుడిచేతిలో మూట ఉంది. "అమ్మా దయుంచండి... ఎళ్తాను."

"ఎక్కడికి?" నోటిచివరి కొచ్చిన మాట బలవంతం మీద ఆపుకుంది రాధ. "కన్నమ్మా! ఇప్పుడెక్కడికి? చీకటి పడిపోయింది. ...పోనీ రేపు... వెళ్దుగానిలే"

"ఒద్దమ్మా! ఎప్పుడైతేనేటి? రేపు రేత్రికి మళ్ళా చీకటి పడదా? ఎళ్తానమ్మా... పిల్లల్ని జాగర్తగా చూసుకోండి-

"కన్నమ్మా! ఉండు వస్తాను."

రాధ గబగబా లోపలికెళ్ళింది. తన పెట్టితీసి హేండ్ బాగ్ లో ఉన్న యాభై రూపాయలు తీసుకొచ్చింది. అప్పటికే కన్నమ్మ దొడ్డిగుమ్మం దాకా వెళ్ళి నించుంది.

"కన్నమ్మా! ఇదిగో. కొంచెం డబ్బు. ఈ దగ్గరుంచుకో... రేపట్నుంచి బోలెడవసరం వుంటుంది."

నోట్లు చూసి భయపడింది కన్నమ్మ - "నా కెందుకమ్మా! బాబు మిమ్మల్ని..."

"ఇది నా డబ్బే! మొన్న మా నాయ్ననమ్మ ఇచ్చింది... తొందరగా సంచిలో పెట్టు. జాగ్రత్త. వెంకడు జాగ్రత్త. వాడికి మందు వెయ్యటం మర్చిపోకు" రాధ గొంతు పూడుకొచ్చింది.

కన్నమ్మ నోరు పెగలటం లేదు. "అమ్మా!...ఈ ముండని మర్చిపోకండమ్మా!"

"పిచ్చిముండా! ఈ లోకంలో ఎలా బ్రతుకుతావే!" మాటలు పెగ రాలేదు. "ఎన్ని కష్టాలొచ్చినా సరే! ప్రాణాలమీద విరక్తి పెట్టుకోకు" అని చెప్పాలనిపించింది. చెప్పలేదు - దానికి మార్గం మూసెయ్యలేక.

కన్నమ్మ దొడ్డి గుమ్మం దాటింది. చీకట్ని జడిపిస్తోన్నట్టు కళ్ళు చిట్లించి చూసింది. పిల్లాణ్ణి భుజంమీద వేసుకుని మూట ఉడ్చుకుంటూ నడవటం మొదలెట్టింది. బాగా దూరం అయిపోయింది.

రాధ గుమ్మాన్ని కావలించుకుని వెక్కి వెక్కి ఏడ్చింది. ఉధృతం తగ్గిన తర్వాత కళ్ళు తుడుచుకుంది. దొడ్డి తలుపులు గడియ పెట్టింది - బాత్ రూమ్‌లో కెళ్ళి మొహం కడుక్కుంది.

సత్యన్నారాయణ వీధి వరండాలో పేము కుర్చీలో కూర్చుని పేపరు చదువుకుంటున్నాడు.

రాధ వెళ్ళి పిల్లల దగ్గిర పడుకుంది

వెళ్ళిపోయింది కన్నమ్మ — హోరు గాలిలో దీపం పెట్టినట్టు దిక్కూ మొక్కూలేని లోకంలోకి వెళ్ళిపోయింది.

ఆలోచిస్తే కన్నమ్మ బ్రతుక్కన్నా — తన బ్రతుక్కున్న లక్షణమేమిటి? తిండీ గుడ్డా ఇచ్చే మొగుడొకడుండటమేనా? ఏ క్షణంలో ఏం చేస్తాడో తెలీని మొగుడి అండేనా?

గప్పున గుర్తు వచ్చింది లీల.

"లీలా!... నువ్వెంత గొప్పదానివే! మనుషుల్ని క్షుణ్ణంగా చదవగలవు. నా నమ్మకాలు వమ్మయితే... నా గుండె పగిలి చచ్చిపోతానన్నావు. ఇందులో మాత్రం పొరపడ్డావు. నేనేమీ అయిపోలేదు. నిక్షేపంలా తిని తిరుగుతున్నాను. ఒకటి మాత్రం చెప్పాలి. ఈ ఘోరం నా ప్రాణాలు తియ్యక పోయినా — నా మనోలోకాన్ని కలిచి వేసింది. గతాన్ని అస్తవ్యస్తం చేసింది. నాకు కనువిప్పు కల్గించి మనిషిగా మార్చింది. లీలా! ఈ దారుణం గురించి నీకు రాయకుండా వుంటే నాకు నేను ద్రోహం... చేసుకున్నదాన్ని అవుతాను."

మనసులో లీలకి రాస్తోన్న ఉత్తరం పుటలకి పుటలే పెరిగిపోతోంది — రాధ ఆవేశంగా లేచింది — లైటు వేసి — టేబిల్ ముందు కూర్చుంది — కలం కాయితాలు తీసుకుంది—

"లీలా! నా సంసారంలో నిజమైన విలువలేమిటో నేనిప్పటికి తెలుసుకున్నాను ... నా గర్వం పటాపంచలైపోయింది నాకు ... సిగ్గు ముంచుకొస్తోంది..."

"రాధా!"

తృళ్ళిపడి ఆగింది రాధ కలం — నిస్తేజంగా చూసింది రాధ.

సత్యన్నారాయణ మొహంచిరునవ్వుతో ప్రకాశిస్తోంది.

తల తిప్పుకుంది రాధ.

"ఏం రాస్తున్నావు?"

"ఏదో ఉత్తరం..." రాధ ఉత్తరం ఆపుజేసి లేచిపోయింది. గబగబా గదిలోంచి బయటికి వెళ్ళిపోయింది.

"రాధా!" వెతుక్కుంటూ వెళ్ళాడు సత్యన్నారాయణ.

మధ్య గదిలో — చీకట్లో — కిటికీ దగ్గిర కూర్చుని వుంది రాధ. సత్యన్నారాయణ లైటు వేశాడు. రాధ దగ్గిరకి


# "STAR"

A GREAT NAME IN BAKERY PRODUCT

STAR BAKERY ★ VIJAYAVADA ★

A HALL MARK OF QUALITY

WE ALSO STOCK

CANNED PROVISIONS CONDIMENTS
TOILETRY COSMETICTS etc., etc.,

(Please Visit our Show and Sales Room Which has been extended.)

**STAR BAKERY & STORES,**
ELLORE ROAD,
VIJAYAWADA-2.

TELE: 6516

...శ్వాడు. భుజాల మీద చేతులేశాడు – "రాధా! కోపంగా వుందా ?"

"... ... ..."

"నీకిది ధర్మంగా వుందా ? ఎందుకు కోపం చెప్పు ?"

రాధ తల అడ్డంగా వూపింది. భుజాల మీద చేతులు తప్పించింది.

"నా మనసేం బాగా లేదు. మీరు వెళ్ళండి" ఆజ్ఞాపిస్తోన్నట్టే అంది.

సత్యన్నారాయణ మొహంలో కోపం తొంగి చూసింది. "నీ మనస్సెందుకు బాగో లేదో నాకు తెలుసు. ఒక ముష్టి దాని గురించి ఎందుకింతాలోచన ?"

తలఎత్తి తీక్షణంగా చూసింది రాధ. కళ్ళల్లో అంతుపట్టని ధైర్యం తిష్టవేసింది. "ముష్టిదా ? అది ముష్టిదెలా అయిందో తెలుసా ? నీతికి నిలబడి ముష్టిదైంది. విశ్వాసఘాతుకం చెయ్యలేక ముష్టిదైంది. దానికి లోకజ్ఞానం వుంటే చీరలూ, రవికెలూ, నగలూ, నాణ్యాలూ ఎన్నో సంపాదించేది. దాన్ని అందలం ఎక్కించే వాళ్ళూ, దాని కొడుక్కి చదువు సంధ్యలు చెప్పించేవాళ్ళూ తయారయ్యారు. అన్నీ తిరస్కరించి అది ముష్టిదానిలా వెళ్ళిపోయింది."

సత్యన్నారాయణ తెల్లబోయాడు. విషయం రాధకి తెలిసిపోయినట్టు స్పష్టంగా తెలుస్తోంది. ధైర్యం కూడ గట్టుకున్నాడు

"ఏమిటి నువ్వంటోంది ? ఎవర్ని గురించి ?

"ఇంకెవరి గురించి ? ఆ ముష్టిదాన్ని గురించి దాని చరిత్రంతా మీకు చెప్పానే ! చుట్టూ వేటగాళ్ళు వలలు పన్నుతోంటే జడిసిపోయిన పిట్టలా అది ఈ ఇంటి కొచ్చింది. ఇక్కడ దానికెలాంటి అన్యాయమూ జరగదని నచ్చచెప్పాను. ఇదొక దేవతల ఆశ్రమం అని మురిసిపోయింది."

"అవును. అయితే ఏం ? దానికేం జరిగింది ?"

"ఎందుకీ నటన ? ఈ నైచ్యానికి అంతం లేదా ?"

"రాధా! నోటి కొచ్చినట్టు మాట్లాడుతున్నావు. అది చెప్పిందంతా నమ్మటమేనా ? నన్ను మించిన విలువ ఇస్తున్నావు దానికి."

"నిజంగా మీ కన్నా కొన్ని కోట్ల రెట్లు ఎక్కువ అది నాకు. మిమ్మల్ని శాస్త్రోక్తంగా పెళ్ళిచేసుకుని మీకు నా సర్వస్వం అర్పించుకుని మీ కష్ట సుఖాలు నావిగా చూసుకుని మిమ్మల్ని నమ్మి మీతో పదేళ్ళనుంచీ కాపరం చేస్తోన్న నాకు మర్చిపోలేని ద్రోహం చెయ్యటానికి ప్రయత్నించారు మీరు. కాని అది కష్టంలో నేను చేరదీశానన్న విశ్వాసంకొద్దీ తను బ్రతుకైనా బజారు పాలు చేసుకోటానికి సిద్ధపడింది గానీ నాకు ద్రోహం తలపెట్టలేదు ఎవర్ని నమ్మాలి నేను ? నేను మనిషినే అయితే ఎవర్ని ప్రేమించాలి ? ఎవరు ఎక్కువ నాకు ?

ఇంతకాలం నేను దాన్ని ఒక పని మనిషిగా మాత్రమే చూశాను. కడుపు నిండా తిండి పెట్టాను. కట్టుకోటానికి వస్త్రనిచ్చాను. కష్టంవస్తే ఆదుకున్నాను. ఇదంతా కనికరంతో చేశాను.

కానీ మీరు చేసిందేమిటి ? మీ ప్రేయసికిచ్చే స్థానం ఇచ్చారు. మీ పక్కలో అర్ధభాగం ఇచ్చి ఆహ్వానించారు. దాని కొడుకుని చదివించి, ఉద్ధరించి, పెద్దవాణ్ణి చేస్తామని వాగ్దానాలు చేశారు. దాన్ని ఒప్పించటానికి పడరాని శ్రమలు పడ్డారు. కాలే కడుపు కోసం, పట్టెడన్నం అడుక్కోవటం ముష్టితనమైతే, ఆ ముష్టిదాన్ని కాళ్ళా వేళ్ళా పడి అర్థించటం ఏమౌతుంది ? దొరతనమా ? మగతనమా ?

సత్యన్నారాయణ పచార్లు సాగించాడు. హఠాత్తుగా ఒకచోట నిలబడి వెటకారంగా అన్నాడు "అది చాలా మంచిదన్నావుగా ? ఎంత మంచిదో చూద్దామని."

"అసలది అంత మంచిగా ఎందుకుండాలి. అంతే నా ? ఎలాంటిదని బుజాయింది ? చాలా చెడ్డదనికదూ ? మీ మగతనానికి దానిపెళ్ళు ఎర పెట్టలేదుకదూ ?


# బుచ్చిబాబు రచనలు

### కథలు :

| | |
|---|---|
| ఆశాప్రియ | 1 50 |
| ఆమె నీడ | 1 50 |
| దేశం నా కిచ్చిన సందేశం | 1 50 |
| నా గాజు మేడ | 1 50 |
| కాలచక్రం నిలిచింది | 1 50 |
| జ్ఞాననేత్రం | 1 50 |
| మూడు కోతులు | 1 50 |
| ఎల్లోరా | 1 50 |
| కలలో జారిన కన్నీరు | 1 50 |
| ఆరుగురు కథకులు–ఒక నాయిక | 1 50 |
| తడిమంటకి పొడినీళ్లు | 1 50 |
| తెరచాప దించిన పడవ | 1 50 |
| రసెల్ కంకితమైన రెండు కథలు | 1 50 |
| యుగపాశం | 1 50 |
| పొగలేని నిప్పు | 1 50 |
| అనురాగ ప్రస్తారం | 1 50 |
| పూదిన చక్రం–వాడని పుష్పం | 1 50 |
| పశ్చాత్తాపం లేదు | 1 50 |
| చివరకు మిగిలేది (నవల) | 2 75 |
| అజ్ఞానం (వచన కావ్యం) | 2 00 |
| నన్ను మార్చిన పుస్తకం (వ్యాసాలు) | 6 00 |
| షేక్స్పియర్ సాహితీ పరామర్శ | 8 0[illegible] |
| బుచ్చిబాబు నాటికలు – నాటకాలు (4 సంపుటాలు) | 15 00 |

పది రూపాయల పుస్తకాలకు ఒకేసారి ఆర్డరు చేసేవారికి ఉచిత రవాణా, ప్యాకింగు సౌకర్యం గలదు.

త్వరలో మరికొన్ని

ప్రతులకు :

## ఆదర్శ గ్రంథమండలి

ఏలూరురోడ్డు – విజయవాడ-2.

అందుకేనా దాన్ని తరిమి కొట్టారు? అందుకేనా దానికి నిలవ నీడ లేకుండా చేశారు? మీ శరీరంలో అంతరాత్మ లేదా? మీ రక్తంలో మానవత్వం లేదా?

క్షయ దగ్గుతో బాధపడే దానికోసం అర్రులు చాచిన మీరు ఆరోగ్యం గురించి ఉపన్యాసం ఇస్తే నోరు మూసుకువిన్నాను. దానికేలోటూ లేకుండా పోషిస్తానని వాగ్దానాలుచేసి, ఇవ్వాళ మనిషిని మేపటం చాలా కష్టమంటే విని భరించాను. ఎందుకు? ఆ దౌర్భాగ్యురాలి కోసం. ఆ దిక్కులేని పక్షి కోసం కాని నేనేం చెయ్యగలిగాను?"

సత్యనారాయణ స్థంభంలా నించున్నాడు తదేకంగా చూస్తూ. రాధ ఏమీ పట్టనట్టు కిటికీలోంచి చీకట్లోకి చూస్తూ కూర్చుంది.

సత్యన్నారాయణ నెమ్మదిగా దగ్గిరికి వెళ్లాడు. "రాధా! ఒక్క మాట చెప్పు. నిన్ను నేను ప్రేమించటం లేదా?" అనునయంగా అడిగాడు.

వినరానిమాట విన్నంత భీత్కరిందుతుంది రాధ. "ప్రేమ! ఆహా! ఈ ప్రేమని చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలి. కవులంతా ముక్తకంఠంతో గానం చెయ్యాలి. ఆహా హా! ఎంత గొప్ప ప్రేమ! కన్నమ్మ మీరు చెప్పినట్టు ఒప్పుకునిఉంటే మీ ప్రేమ ఇంకా ద్విగుణీకృతం అయ్యేది. నేను మిమ్మల్ని నమ్మాను. కన్నమ్మనీ నమ్మాను. ఒకరి కంటే ఒకర్ని గాఢంగా నమ్మాను.

కానీ మీరనుకున్నట్టు జరిగితే ... తర్వాతకూడా మీరిద్దరూ నా చాటున నాటకం ఆడేవారు. చూపులూ, నవ్వులూ, మాటలూ, నా వెనక జరుగుతూ నే


ఆంధ్ర మహాజనులకు

# గౌతమీ పిక్చర్సు వారు అందజేయు

## దీపావళి శుభాకాంక్షలు



మా చే ఈ సంవత్సరము వినూత్న విధానమున నిర్మింపబడి మీ అందరి ఆదరాభిమానములు పొంది విజయయాత్ర సాగించుచున్న "నిర్దోషి" చిత్రము, తదుపరి త్వరలో ప్రముఖ తారాగణముతో సమర్పింపబోవు "జానపద చిత్రము" మీ అభిమానమును పొందునని తెలియజేయుటకు సంతోషించుచుంటిమి.

ప్రముఖ తారాగణంతో వెంటనే ప్రదర్శనకు సిద్ధముగానున్న చిత్రములు :

రాష్ట్రపతి రజిత పతకము బహుమతి పొందిన చిత్రరాజము : "మహామంత్రి తిమ్మరుసు"

"వీలునామా", "ఆటబొమ్మలు", "శ్రీ సింహాచలక్షేత్ర మహిమ", "ఇంటిగుట్టు", "వీరపాండ్య కట్టబ్రహ్మన్న", "బాగ్దాద్ గజదొంగ", "వేగుచుక్క", "శ్రీవల్లీ కళ్యాణం", "కాలాంతకుడు", "మామకు తగ్గ అల్లుడు", "మూఢ నమ్మకాలు" పల్లెటూరు మొ॥

ఉండేది. నేను వుత్త చచ్చు పెళ్ళాన్ని. అదిమాత్రం మీ హృదయసామ్రాజ్య రాణి. కొన్నాళ్ళకి అదే నన్ను పని మనిషిగా వుంచుకునే స్థితి వచ్చేది. మీ సంబంధం సంవత్సరాలతరబడీ సాగుతూ వుండేది. దాని కొడుకు పెద్దవాడై చదువు సంధ్యలు నేర్చేవరకూ ఒక ముష్టిది, రోగిష్టిది. మీకు నాకన్నా అధిక మైంది. నామీదవున్న అభిమానం కన్నా దానిమీద కలిగిన కోరిక బలీయమై పోయింది. ఇన్నేళ్ళూ నాతో చేసిన సహచర్యం ఒక క్షుద్రురాలి మీది కాంక్షను జయించలేకపోయింది. అది నాకన్నా అందమైందా? నాకన్నా మిమ్మల్ని ప్రేమి స్తోందా? పెళ్ళానికైతే అందచందాలు కావాలి. ఒంపుసొంపులు వుండాలి. మొగుడి కోసమే ఆత్మార్పణ చేసుకోవాలి. పరాయి ఆడదానికేమీ అక్కర్లేదు. ఎలావున్నా రంభలా కనిపిస్తుంది. ఎడంకాలితో విసిరికొట్టినా మహాబాగని పిస్తుంది. శరీరసుఖం దొరికితే చాలా? మనస్సుకి సంతృప్తి అక్కర్లేదా?

నా వెనక యింత తతంగం నడిపి వుంపుడుకత్తెకోసం యింత ప్రయత్నం చేసి ..ఇదంతా నాకు తెలిసినతరవాత కూడా — 'రాధా! నిన్ను ప్రేమించటం లేదా?' అంటోంటే, ఆహా! మీసాహసానికి మెచ్చుకుతీరాలి నేను.' రాధ దేహమంతా చెమటలు పట్టింది. బొట్టు కరిగి చారిక కట్టింది.

సత్యన్నారాయణ స్థాణువై పోయి నిలుచున్నాడు. నిజంగా ఆదంపతులమధ్య ఇంత దారుణమైన ఘట్టం ఎప్పుడూ జరగలేదు. రాధ కోపిష్టి కాదు. సత్యన్నారాయణా శాంతమూర్తే. ఎప్పుడూ వాళ్ళ అభిప్రాయాలు అంతగా భేదించలేదు. ఇంత భయంకరమైన సమస్యలు రేకెత్తలేదు. ఇంత జుగుప్సాకరమైన సంభాషణలు జరగలేదు.

సత్యన్నారాయణ మాట్లాడలేక పోయాడు చాలాసేపు. 'రాధా! నువ్వు ఎన్ని అన్నా నేను పడాలి. అంత బుద్ధి లేనిపని నేను చేశాను. కానీ కొంచెం శాంతంగా నా మాటకూడా విను. కన్నమ్మ నీకన్నా ఎప్పుడూ ఎక్కువకాదు. దానికి నీకూ పోలికే లేదు. ఆ రోజు యింట్లో ఎవ్వరూ లేరు. అది ఒక్కతే వుంది. నా బుద్ధి పెడదారులు పట్టింది. అది ఒప్పుకుంటే చాలని ఏమేమో చెప్పాను. అవన్నీ వుత్త కబుర్లు. దాని అవసరం తీరిపోతే నేనేం చెప్పానో కూడా నాకు జ్ఞాపకం వుండదు.'

'భగవంతుడా!' చెవులు మూసుకుంది రాధ వినలేక. 'మీ నీచత్వం యిన్ని వెర్రితలలు వేసిందా? మనం సీతారాములం అనుకుని మన నీడలో తల దాచుకుందామాయకురాలు. మిమ్మల్ని నమ్మి వెళ్ళిపోయాను. మీమీద పుట్టెడు విశ్వాసం పెట్టుకొని మీదగ్గిర ఒంటరిగా వున్న ఒకఅనాథని వెయ్యికళ్ళతో రక్షిం



[illegible] మీకు తోచనేలేదా? పసి యి లేదా మీకు తల్లిగా కనిపించకూడదా? తోబుట్టువుగా కనిపించకూడదా? [illegible] హ్యాకరమైన, క్షణికమైన సంబంధం తప్పితే స్త్రీ శరీరంచి మీ కే అనుభూతులూ అక్కర్లేదా?

పెద్దమనుషులనీ, బుద్ధిమంతులనీ, పేరుప్రఖ్యాతులు మీకు. దిక్కులేని ఒక ఆడదానికి రక్షణ ఇవ్వలేక పోయారు [illegible] దాన్ని పిల్చి మంచి మాటలు చెప్పి నమ్మించి నాశనం చేసి భగవాన్! నా గుండె బద్దలవుతోంది. ఎందుకు నన్నింత చిత్రహింస పెడుతున్నావు?" వెక్కి వెక్కి ఏడుస్తూ [illegible] తలాన్ని నింపుకుంది రాధ. రాధ ఎప్పుడూ అలా బోరున ఏడవలేదు.

సత్యన్నారాయణ కంపించిపోయాడు. "రాధా! నేనెంత పశ్చాత్తాప పడుతున్నానో నీకు తెలీదు."

రాధ అదిరిపడింది. "పశ్చాత్తాపం! ఎవరికి? మీకా? అబద్ధాలకింకా [illegible] జోడించి ఎందుకిలా పతనమై పోతారు? పశ్చాత్తాపం పగ [illegible] తుందా? పశ్చాత్తాపం శాశ్వతను చేస్తుందా? మీరు పశ్చాత్తాప పడటం నిజమైతే కన్నమ్మ కాళ్ళమీదపడి [illegible] వారు. మిమ్మల్నొక నైచ్యాన్నుం[illegible] రక్షించినందుకు దానికి జీవితమంతా [illegible] ఉండేవారు. కానీ మీరు చే[illegible] దేమిటి?"

"రాధా! నిజంగా నాకు కన్నమ్మ మీద కోపం లేదు. అది జరిగిందంతా నీకు చెప్తుందేమోనని భయపడ్డాను. దాన్ని ఎంత తొందరగా ఇంట్లోంచి పంపించేస్తే అంత మంచిదనుకున్నాను."

"దాన్ని ఇంట్లోంచి వెళ్ళగొట్టా[illegible] మీరు చేసిన నేరం మీ మనసులోం[illegible] తుడిచిపెట్టుకు పోయిందా? ఒక తప్పు దాచుకోవడానికి మార్గం మరో తప్పు చెయ్యటమా? కన్నమ్మకి జీవితంమీద విరక్తి పుట్టి ఆత్మహత్య చేసుకుంటే ఎవరు బాధ్యులు? మీరు కాదా? ఇవాళ కాకపోతే ఈ విషయం రేపైనా తెలుస్తుంది మీకు."

సత్యన్నారాయణ మొహం పా[illegible] పోయింది. మాట్లాడటానికి మళ్ళా డా ధైర్యం తెచ్చుకోవాల్సివచ్చింది—

"రాధా! నన్ను... క్షమించు. ఇంతకన్నా నేనేం చెప్పలేను" రాధ నవ్వింది మొహం మీద చెమటని అసహ్యంగా తుడుచుకుంది. తిలకం కరిగి మొహంనిండా భయంకరంగా తయారైంది— "అయినా తెలుసు. చివరికి మీరు క్షమించమంటా రని నాకు మొదటే తెలుసు."

కన్నమ్మని తిరస్కరించిన క్షణంలోనే మీ ఔన్నత్యం విడిపోవాల్సింది. కన్నమ్మనొక మంచి మనిషిగా గుర్తించి ప్రేమించాల్సింది. జరిగిందంతా నిజాయి



ముప్పాళ్ళ రంగనాయకమ్మ

తీగా నాకు చెప్పాల్సింది. అది నిజమైన పశ్చాత్తాపం. అప్పుడు నేను మనస్ఫూర్తిగా మిమ్మల్ని క్షమించేదాన్ని.

కానీ... ఇప్పుడు నా చేత కాదు. మిమ్మల్ని క్షమించి నేను పశువుని కాలేను. మిమ్మల్ని ద్వేషించి మనిషి నౌతాను."

సత్యన్నారాయణ అహం దారుణంగా గాయపడింది.

"నేను తొందరపడి తప్పు చేశాను. నిజమే. ఇది మొగవాడెవడైనా సహజంగా చేసే తప్పు. క్షమించమని కోరుతున్నాను కదా?" రెండడుగులు వేసి రాధ దగ్గరికి వెళ్ళి చేతులు పట్టుకున్నాడు.

రాధ అయిష్టంగా విడిపించుకుంది— "నేను చెప్పాల్సిందంతా చెప్పా. అనవసరంగా వాదన పొడిగించుకోవద్దు

నా స్థానంలోకి మరో ఆడదాన్ని ఆహ్వానించిన క్షణంలోనే మనబంధం తెగి పోయింది. నేనిది జీవితాంతం మర్చిపోలేను. గుండెల్లో జ్ఞాపకం పెట్టుకుని మీతో వ్యభిచారం చెయ్యలేను.

దాంపత్య జీవితం చాలా సున్నితమైంది. సుఖప్రదమైంది. ఎంతో పవిత్రమైంది. అది ఆ మార్గంలోనే సాగాలి, గాడి తప్పినప్పుడల్లా సరిచేసుకుంటూ వుండటానికి ఇది జడ పదార్థం కాదు. ఎద్దు బండి కాదు. అర్హత లేని మనకి పెళ్ళిళ్ళెందుకు? పశువుల్లాగే మనుషులకి కూడా వివాహాలు చేసుకునే యోగ్యత లేదు. అసలికి మనిషి ఇంకా పెరగలేదు.

రాధ ధోరణికి సత్యన్నారాయణ తెల్లబోయాడు. ఆశ్చర్యపోయాడు. "రాధా! ఏమిటిది? నీ కోపానికి మాత్రం అంతం వుండక్కర్లేదా?" రాధ నిష్కర్షగా అంది. "ఇది కోపం కాదు. ఈ సమస్యకి పరిష్కారం ఇంతకన్నా మనిషిగా నేను ఆలోచించగలిగేదేమీ లేదు."

"ఎన్నాళ్లు అలాగ?"

"జీవితమంతా."

రాధ మాటల్లో గాంభీర్యం అప్పటికి గాని అంత చిక్కలేదు. సత్యన్నారాయణ వెర్రి ప్రశ్న వేశాడు. "ఎలా వుండగలం?"

"నేనుండగలను. ఇక నాకీ సంసారంలో ఏముంది? ఎవరికోసం నా మనసుని చంపుకోవాలి? కానీ మీరుండాలని నేనటం లేదు. మీ ప్రవర్తన గురించి నేను ప్రశ్నించను. ఇప్పుడు నాకా అవసరం లేదు."

"ఒక్క ఇంట్లో ఉంటూ..."

"ఒక్క ఇంటో ఉండటం వీలుకాకపోతే ఎవరిదారిన వాళ్ళుందాం. ఇన్నాళ్లూ నాకా అవసరం లేకపోయినా ఇక నా తిండి ప్రయత్నాలు నేను చేసుకుంటాను."

కోపంగా, నిస్సహాయంగా అన్నాడు భర్త "మరి పిల్లలు?"

"పిల్లలకేం? మీకైనా పిల్లలే. నా

ఐనా వెళ్లాలి. ఎక్కడున్నా ఆ ళ్ళు ఆక్షేపణలా వుంటారు."

ఈ రాధ. తనంటే ఎంతో ప్రేమించే రాధ.. తన కెంతో విధేయతగా వుండే రాధ...

రాధా! సత్యన్నారాయణ ధీత్వం జడిసింది.

సత్యన్నారాయణ భర్తృత్వం గ్గు పడింది.

సత్యన్నారాయణకి మంచిగా మాట్లాడాలనే తపన కల్గింది. కంపించే గొంతుకుతో అన్నాడు. "రాధా! ఇప్పుడే వెళ్తాను. ఎక్కడున్నా సరే. వూరంతా గాలించి కన్నమ్మని తీసుకొస్తాను. నీ ఎదుట్నే ఆ మనిషిని క్షమాపణ కోరుకుంటాను"

సత్యన్నారాయణ నిలబడలేదు. ళ్ళు వేసుకుని ఇల్లు దాటి బయటికి ళ్ళిపోయాడు. నా తప్పుకి నేనే శిక్ష సుకుంటాను.

రాధ వారించాలేదు. హర్షించాడు. ప్రతిమలా కూర్చుంది. కాలం సాగా సాగుతోన్నంత కాలం అందరూ ద్ద మనుష్యులే, వ్యతిరేకమైన పరిస్థితులు ఎదురొడ్డి వచ్చినప్పుడే మన ఖల నైజం బయట పడుతుంది. మనుష నదీ కానిదీ ఋజువు అవుతుంది.

"భగవంతుడా! నువ్వెక్కడున్నావు? నా ప్రార్థన నీకు విన్పిస్తోందా? శో వాక్కాయ కర్మలా సత్యమార్గం ని ఒక్క ప్రేమ మూర్తినైనా నువ్వు సృష్టించ లేవా? ప్రేయసినే అర్థాంగిని చేసుకుని అర్థాంగిలో ప్రేయసిని చూసుకుని జీవితమంతా పవిత్రంగా బ్రతకగల నిజమైన భర్తని చూపించు. ఆ పుణ్యపురుషుడి పాదాలకు నమస్కరించి నేను ధన్యురాలి నౌతాను."

అది దైవ ప్రార్థనలా లేదు. ఆర్తనాదంలా వుంది,

నిజమైన ప్రేమని దర్శించాలని తపించే రాధ హృదయ కుహరాన్ని చీల్చుకు వచ్చిన ఆర్తనాదంలా ఉం .

సమర్పణ:

ఉంటే....పుణ్యపురుషుడికి!

□ □



నిజమైన ఆనందం కోసం
నిల్వ చేయండి




సాధారణంగా పొదుపు చేయడంలో ఒక ఉద్దేశం శుభకార్యాలలో అక్కరకు వస్తుందని. తెలివైన ఏ గృహస్థు అయినా తన కుటుంబ భవిష్యత్తును పదిలపరచాలని, పండగలకు, పబ్బాలకు తడుముకోకుండా డబ్బు సిద్ధంగా వుండాలని ఆశిస్తారు. 60 ఏళ్ళుగా ఎన్నో కుటుంబాల ధన నిధులకు సురక్షిత నిలయంగా వున్న ఇండియన్ బ్యాంకిని విశ్వసించడమే ఇందుకు మంచి మార్గం.

పరిపూర్ణ భద్రత, క్రమబద్ధంగా కలిసే వడ్డీ, ఎప్పుడైనా సరే తీసుకునే సౌకర్యంకల్ల ఇండియన్ బ్యాంకిలో ఖాతా—కుటుంబ సౌభాగ్యానికి కొండగుర్తు. సంతోష సమయాలలో కుటుంబ సంతోషానికి ఇండియన్ బ్యాంకి ఈ విధంగానే రాచబాట వేస్తుంది.

1907—1967
వజ్రోత్సవ సంవత్సరము





ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, మద్రాసు
చైర్మన్: డాక్టర్, రాజా సర్ ముత్తయ్య చెట్టియార్ ఆఫ్ చెట్టినాడ్,
Kt., B. A., D. Litt. M. L. C.,
సెక్రెటరీ: L. బాలచంద్రన్
ELEGANT